Regd No. M. 3813

గోలకొండ కవులసంచిక

గోలకొండపత్రిక

హైద్రాబాదు నిజాంరాష్ట్ర పరిపాలనము

గోలకొండ బుక్‌డిపో

1032944

ప్రతి సోమ, గురువారములందు వెలువడు జాతీయపత్రిక

హైద్రాబాదు - దక్కన్ ౧౫ ఇస్ఫందార్ ౧౩౪౭ ఫ.

శా.శ.౧౮౫౯ ఈశ్వరనామ సంవత్సర పుష్య బ॥ ౫ గురువారము

సంపుటము ౧౧ | సంచిక ౭౨

రైతు శ్రేయమే నా ముఖ్యాశయము

ప్రజాభిప్రాయము గ్రహించియే ఫెడరేషను సమస్య పరిష్కరింపబడును

ప్రభులక్షణములు, సంధిస్వత్వములు పరిరక్షితములే

ఆసఫుజాహి గౌరవ ప్రపత్తుల రక్షణ నా పవిత్ర విధి

శ్రీ నిజాం ప్రభువుగారి ఉపన్యాసము

హైద్రాబాదు జనవరి ౧౮.

నేటిరాత్రి చౌమహల్లాలో రాజప్రతినిధిగారి గౌరవార్థ మొసగబడిన విందులో మ.ఘ.వ. శ్రీనిజాం ప్రభువుగారు ఉపన్యసించుచు సంస్థాన వివిధశాఖలందు జరిగిన అభివృద్ధిని విశదపరచిరి. శ్రీ ప్రభువుగారు నిజాం ప్రభుత్వము వారి ఆలోచనయందుగల రాజ్యాంగ సంస్కరణములను చర్చించుచు "ఈ సంస్కరణల ప్రతిపాదనాభావము నా ప్రభుత్వము యొక్కయు, రైతుల యొక్కయు అవసరములందు సమానత్వ మేర్పరచుటయే." అని వాక్రుచ్చిరి. భారతదేశ విశాల ఆచరణ రంగమునందు హైదరాబాదు పాల్గొనుటను గూర్చి ప్రభువుగారు "అఖిలభారతము యొక్క కృషిపై నాధారపడియున్న వ్యవహారములందు బ్రిటిషు భారత, సంస్థానముల సంయుక్త కార్యాచరణవలన పరస్పర యేకీభావ ఫలితముగా లాభము చేకూరుటయే గాక, ఒకరి అనుభవమువలన మరొకరు పరిజ్ఞానమును పొందుటకు, సంయుక్త సమాలోచనల ఆచారమునకు, సమాఖ్య ఆశయమునకు సహకారము, అనేకశాఖలలో భారతదేశ ప్రాతిపదిక యేకత్వమునకు బలవత్తరమగు స్థిరత్వమునకు సహకారిగా నుండును." అని తెలిపిరి. రౌండుటేబుల్ కాన్ఫరెన్సు, ఫెడరేషన్ సమస్యనుగూర్చి శ్రీ నిజాం ప్రభువుగారు "ప్రథమమున నా దృష్టియందు యేఆశయ మెుండియుండెనో అదియే అంతమువరకును స్థిరముగా నుండగలదు. అనగా ఈ విఖ్యాత చరిత్రాత్మక సంస్థానముయొక్క ప్రజల శ్రేయోభివృద్ధి- తోడ్తోడుత విశాల భారత సమిష్టత్వమును కాంక్షించు మన అందరి దృష్టిని ఫెడరేషన్ ఆశయము విధిగా ఆకర్షించును." అని వచించిరి.

"నేను ఇదివరకే గతసంవత్సరము కలకత్తాకు వచ్చినప్పుడు లార్డు లిన్లిత్గో గారి, వారి సతీమణి పరిచయభాగ్యము పొందియుంటిని ఇపుడు వారిని నా రాజధానినగరమునందు సన్మానించుటచే నాకు కలుగుచున్న సంతోషము, [illegible]

రైతుపక్షపాతి

[illegible]

గ్రామసంస్కరణ

[illegible]



[illegible]

రాజప్రతినిధిగారికి అపూర్వ స్వాగతము

హైదరాబాదు జనవరి ౧౮

ఘనతవహించిన రాజప్రతినిధిగారు, లినిద్గో ప్రభ్విగారితోను, కుటుంబముతోను ప్రత్యేక రైలుబండిలో నేడు ఉదయము ౯ గంటల ౩౮ నిమిషములకు సికింద్రాబాదు విచ్చేసిరి. అచటి నుండి వీరు ౯-౪౪ గంటలకు నాంపల్లి స్టేషనుకు బయలుదేరిరి, రైలు లైను కిరుపార్శ్వము లందును సాయుధ పోలీసుదళము కావలా గాయుచుండెను.

ఆగమనము

సరిగా పదిగంటలకు శ్రీ రాజప్రతినిధిగారు హైదరాబాదు విచ్చేసిరి. రాజప్రతినిధిగారి ప్రత్యేక రైలుబండి వచ్చుటకు అయిదు నిమిషములకు పూర్వము పాయిలెటు ట్రేయిను వచ్చి ప్రత్యేక రైలుబండి వచ్చుచున్న వర్తమానమును విదితపరచెను. నాంపల్లి స్టేషను [illegible]

[illegible]

(రావ పేజీ చూడుడు)

[illegible]

పంచవర్ష విద్యాప్రణాళిక

[illegible]

సైన్యాభివృద్ధి

[illegible]

నగరాభివృద్ధి

[illegible]

నిర్మాణకార్యములు

[illegible]

న్యాయప్రదానము

[illegible]

ఆర్థికపరపతి

[illegible]

(రావ పేజీ చూడుడు)

వధువు కావలెను

పదునెనిమిది సం॥ సంవత్సరములుగల [illegible] వరునకు వధువు కావలెను. [illegible] అరవము తెలుగు, హిందీ, కొద్దిగా ఆంగ్లేయ భాష తెలియును [illegible] (Knitting) [illegible] తెలుగు అరవము, కొద్దిగా ఆంగ్లేయభాషయు, [illegible] సౌందర్య [illegible] ఆర్యసమాజము [illegible] వివాహము [illegible] నిశ్చయించియున్నాము.

[illegible] అడ్రసుకు వ్రాయుడు—

"Father" c/o
గోలకొండపత్రిక,
హైదరాబాదు.

స్టాలిన్ పన్నిన కుతంత్రాలు

నియంతృత్వాన్ని సాధించటానికి

శ్రీ [illegible]

లెనిన్ అనుచరుల్లో ముఖ్యులు—ట్రాట్‌స్కీ, జినోవీవ్, కామనోవ్, స్టాలిన్ [illegible] — ఈ అయిదుగురిలో ఒకరికన్న ఒకరు [illegible], కార్యసాధకులు. లెనిన్ అంటే వీళ్లందరికీ హడలు, భక్తి— [illegible] ప్రతి ఒకరికీ [illegible] తన హైకి [illegible] నేవృదేశం వుండింది—కాని యీ కలిసిన [illegible] బయలుపరచే [illegible] లెనిన్ [illegible] వాళ్లలో ఎవ్వరికీ [illegible] చిక్కలేదు

లెనిన్ [illegible] ప్రతిభాశాలి— [illegible] వాళ్లలో ఉత్సాహాన్ని రేకెత్తించి, తాత్కాలికంగా వాళ్ల మనస్పర్థల్ని ఉపశమింపజేశాడు—

1919-20 ప్రాంతాల్లో ట్రాట్‌స్కీకి [illegible] చాల పలుకుబడి వుండేది—అప్పట్లో లెనిన్ కూడా ట్రాట్‌స్కీ అంటే మంచి అభిప్రాయం కలిగింది. ట్రాట్‌స్కీ మహాసంగ్రామంలో "రెడుఆర్మీని" ప్రవేశపెట్టి రష్యాలో [illegible] విధమైన నూతనోత్సాహాన్ని పురికొల్పాడు—తత్ఫలితంగా ఈయనకి రష్యా ప్రాంతంలో ధైర్యస్థైర్యములుగల సిపాయి అని పేరొచ్చింది—లెనిన్ తరువాత, లెనిన్ అనుచరుల్లో ముఖ్యుడైన ట్రాట్‌స్కీయే రష్యాని [illegible] అవుతాడని ప్రజలనుకున్నారు—

కాని—కాలచక్రం అతనికి ప్రతికూలంగా తిరిగింది—చివరికి విధినిర్ణయాన్ని తప్పించుకోలేకపోయాడు ట్రాట్‌స్కీ—

* * *

లెనిన్ చివరిరోజులు—రష్యన్ ప్రజలకి లెనిన్ అమితంగా జబ్బుపడ్డాడన్న సంగతి తెలిసింది—దేశం అశాంతిలో రష్యా భావిని గూర్చి [illegible]—ప్రజలు "ట్రాట్‌స్కీ" అంటూ "ట్రాట్‌స్కీ" అన్నారు— [illegible] లెనిన్ అనుచరులకి ఈ మాటలు [illegible] కంగా తోచాయి—

[illegible]

తత్ఫలితంగా స్టాలిన్‌కి అనువరులైన [illegible] దిపాంతంలో స్టాలిన్ పేరు మారుమ్రోగింది—

స్టాలిన్

[illegible]

[illegible] లెనిన్ [illegible] సంవత్సరం చేసుకుంటాడని [illegible]

అసలు స్టాలిన్ పన్నిన పన్నాగమేమిటంటే — యూదునాయకులైన జినోవీవ్, కామనోవ్ లను యిద్దర్నీ [illegible], [illegible] ఘాతుకులను చేరదీయాలనుకున్నాడు — కాని లెనిన్ జీవితకాలంలో మాత్రం [illegible] సాగలేదు—

[illegible] లెనిన్ [illegible] ట్రాట్‌స్కీ [illegible] లెనిన్ అమితమైన [illegible] తెలిసి [illegible] విరమించుకొన్నాడు — [illegible] తరువాత మళ్లీ ద్విగుణీకృతోత్సాహంతో స్టాలిన్ అండ చేరాడు

స్టాలిన్‌లో లెనిన్ [illegible] ప్రశాంతత [illegible] — ట్రాట్‌స్కీలో [illegible] లెనిన్‌మరణానంతరం ట్రాట్‌స్కీ [illegible] — [illegible] రష్యాని [illegible] సాధారణంగా నాయకుడిలో వుండే ధైర్యసాహసాలు అతనిలో [illegible] అతనికి సాధ్యం కాలేదు

లెనిన్ దివంగతుడైనతర్వాత ట్రాట్‌స్కీకి [illegible] తెలిసివొచ్చాయి— [illegible] కార్యక్షేత్రాన్ని [illegible]

[illegible] — కాని దానికి నాయకుడై [illegible] విప్లవాన్ని [illegible] — కాని దానివల్ల [illegible] లేకపోయింది—

ట్రాట్‌స్కీ రష్యానుండి వెడలిపోవడం [illegible] నాయకులమధ్య మనస్పర్థలు [illegible] యూదునాయకులిద్దరూ ట్రాట్‌స్కీతో [illegible] సంబంధం [illegible] అత్యల్పకాలంలో యూదునాయకులిద్దరూ స్టాలిన్‌కి క్షమాపణ చెప్పారు. స్టాలిన్ [illegible] వాళ్ళని తాత్కాలికంగా క్షమించినా వాళ్లపట్ల [illegible] మాత్రం అతనికి [illegible] వుండింది—

ట్రాట్‌స్కీని [illegible] ఫలితంగా [illegible] మధ్యఏషియాలో [illegible] స్టాలిన్ ట్రాట్‌స్కీ [illegible] రష్యాలో ప్రచారం [illegible] — [illegible] తరువాత [illegible] ట్రాట్‌స్కీ [illegible] టర్కీకి [illegible]

టర్కీలో ట్రాట్‌స్కీ తన ఆత్మకథ వ్రాశాడు [illegible]

స్టాలిన్ [illegible] దేశంలో ప్రవేశ [illegible]

[illegible]

షాహ ఫారూఖు ఖలీఫాగా ప్రకటింపబడుట

ఈజిప్టు ప్రజల సంతోషము

కెయిరో జనవరి ౧౪

నేడు మసీదుల యందునను ప్రభుత్వ మతాధికారి ...లా సమయములో ప్రపంచ మహమ్మదీయులు వీరిని (షాహ ఫారూఖును) రాజుగను, నాయకుడుగను ఇస్లాం ముఖ్యునిగను తలచుచున్నారని ప్రకటించినపుడు ప్రజలు సంతోషమును ప్రకటించిరి. "షాహ ఫారూఖు వర్ధిల్లు గాక" "ఖలీఫా వర్ధిల్లుగాక" అను నాదములు మిన్నుముట్టెను.

షాహ ఫారూఖు గారు సమాధానందు పోల్గొనిరి అంతకుపూర్వము వారు సైనికులతో ప్రమాణమును గైకొనిరి

ప్రాథమిక, ఉన్నత పాఠశాలలలో వృత్తివిద్య

బొంబాయి ప్రభుత్వమువారు విచారణ కమిటీ నేర్పరచుట

(స్వకీయ విలేఖరి)

బొంబాయి జన ౧౪

బొంబాయి ప్రభుత్వమువారు వార్ధా విద్యా మహాసభవారు నియోగించిన జాకీర్ హుసేన్ కమిటీవారి నివేదికయందలి సిద్ధాంతములను ఆమోదించినటులున్నది వారు అధ్యక్షుడు, కార్యదర్శితో కలిసి ౧౪గురు సభ్యులుగల ఒక ఉపసంఘమును బొంబాయిరాష్ట్రములో ప్రాథమిక పాఠశాలలందును ఉన్నత పాఠశాలలందును బాలబాలికలకు వృత్తివిద్య నేర్ప ఏర్పాటువిషయమై సలహా నొసంగుటకు నియోగించినారు ఈ ఉపసంఘము జాకీరుహుసేన్ కమిటీవారి నివేదికనుచదివి, పాఠశాలల యందు విద్యకై ఎంతకాలము వినియోగించవలెను, నేర్పదగిన వివిధ వృత్తివిద్యలకు తగిన పాఠ్యక్రమము నెట్లుండవలెను, విద్యను నేర్పవలసిన ఉపాధ్యాయుల నెట్లు తరిఫీదుచేసి సంపాదించవలెను, ఖర్చు వివరము లేవి — అను యిత్యాది వివరములను గూర్చి సలహానిచ్చుటను కోరబడినారు

వార్ధా విద్యా సూచనలపై సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారి చర్య

అలహాబాదు జనవరి

సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారుకూడ వార్ధా విద్యా మహాసభవారు నియోగించిన జకీరుహుసేను కమిటీ నివేదికయందలి సిద్ధాంతములను ఆమోదించుచున్నట్లే యున్నది

వార్ధా సూచితప్రణాళికను మూడు నెలల కాలము పరీక్షించగా ప్రభుత్వమువారు నియోగించిన విద్యాబోధన విశేషప్రవీణులకు, ఆ ప్రణాళిక సాధ్యమైనదనియు, ఆచరణీయమైనదనియు కనిపించినదని తెలియుచున్నది ఇపుడు తెలిసికొనబడిన విషయములను పరీక్షించుటకై రెండు ప్రత్యేకమైన ఉపసంఘములు ఏర్పాటు చేయబడనున్నవి ఈ ఉపసంఘములు తమ నివేదికలను సమర్పించిన ... రాబోవు మార్చి నెలలో విద్యా సంస్కరణలకు అవసరమైన ప్రణాళిక ... జూలై మాసములో ...

ఆ శాసనముచే స్థానిక బోర్డులలో నొకటిగ ఒక విద్యావ్యవస్థ స్థాపించ సంస్థనుండి తొలగించబడి, ఒక కేంద్రసంస్థ అధికారముక్రిందికి తేబడును అంత రాష్ట్రములో పట్టణ ప్రాంతమునకు సరియైన ప్రతినిధిగ నుండగల ఒకరును, పల్లెప్రాంతమునకు ప్రతినిధిగనుండగల నొకరును ఏర్పరచబడును. అక్కడ ఖర్చుగా స్వయంపోషకముగు నీక్రొత్త విద్యావిధానము యొక్క ఆచరణ ప్రారంభించబడును.

మొదట విద్యాబోధన పద్ధతుల నేర్పు కేంద్రశాలలలో పాఠ్యక్రమము మార్చబడును, ఉపాధ్యాయులకు క్రొత్త పద్ధతిప్రకారము తరిఫీదు ఒసగబడును ఇపుడు ౪౦౦౦౦ మంది ఉపాధ్యాయులే లభించుచున్నారు, క్రొత్త విధానముక్రింద ౩౦౦౦౦ మంది ఉపాధ్యాయులకు తరిఫీదు ఇప్పించబడును

ఇపుడు సంవత్సరమునకు ౧౪౦౦౦౦౦ మంది విద్యార్థులకుమాత్రమే విద్య యొసగబడుచున్నది. క్రొత్త విధానముచే ఆసంఖ్యను ౫౦౦౦౦౦౦కి తేవలెనని ప్రయత్నము

ఇపుడు ప్రాథమికవిద్యకై ఆ విద్యార్థి కొక్కొక్కనికి దామాషామీద సంవత్సరమునకు రూ ౧౦లు ఖర్చు అగుచున్నది. క్రొత్త విధానముచే అఖర్చు ముగ్గురికి సరిపోవలెనని అభిప్రాయమైయున్నది ఎట్లన విద్యార్థి చదువుకొనునే వృత్తి క్రమములను చేయుచున్నవి

ప్రభుత్వమువారిచే ఏర్పాటు చేయబడనున్న రెండుకమిటీలు వేర్వేరుగా, ఒకటి ౧వ తరగతి నుండి ౩వ తరగతివరకును, ఇంకొకటి ౫వ తరగతి మొదలుకొని ౧౨వ తరగతివరకును గల విషయములనుగూర్చి ఆలోచించును

ఉపసంఘమువారి మొదటిసమావేశము జరిగిన రెండునెలలలో — నివేదిక సమర్పించబడవలెనని కోరబడినది.

ప్రభుత్వమువారు (౧) ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల తరిఫీదుఏర్పాటును గూర్చియు (౨) ప్రయోజనవిద్యను గూర్చియు సలహా నొసంగుటకై రెండు ఉపసంఘముల స్థాపించదలచియున్నారు ఈరెండు ఉపసంఘముల సభ్యులును, వారలు విచారించవలసిన విషయములును త్వరలో ప్రకటించబడును

గోలకొండ గంథాలయము

విజ్ఞానం

సంపుటం ౧. సంచిక ౨.

(సెప్టెంబరు-అక్టోబరు ౧౯౩౭)

సంపాదకులు. కొప్పరపు కోదండరామయ్య గారు సంవత్సరచందా రు ౩ విడిప్రతి ౦-౫ అణాలు కార్యస్థానం రాజమండ్రి,

ఈరోజుల్లో, వాయు విమానాలు టాకీలు (మాట్లాడే సినిమాలు) గానుపోనులు- లంపనులతో ఢిల్లీలోనో పాడుపాటల హైదరాబాదులోనివారు వినటానికి అవకాశమిచ్చే రేడియోలు, దేశంలోని మారుమూలలకు ప్రాకిపోయినాయి కాని వాటి నిర్మాణానికి, వాడుకకు సంబంధించిన సూత్రాలను దేశభాషలలో ప్రజలకు సుబోధకంగావించి ఏదో దయ్యమో, దేవతో వాటిని నడుపుతున్నదన్న పిచ్చినమ్మకాలుండటానికి వీలులేకుండా చేసే పత్రిక ఒకటుండటం చాలాఅవసరం యీవిజ్ఞానం ఆంధ్రభాషకు ఆకొరతలేకుండా చేసింది పాశ్చాత్యజాతుల మహోన్నత కారణభూతమైన భౌతికశాస్త్రాలవిషయం ప్రజలకు అర్థమయ్యేటట్లు వారి మాతృభాషలలో చెప్పితే సులభంగా వారు అర్థంచేసుకొని అజ్ఞానంకొరకో అన్యభాషల నేర్చుకోవాలనే నిర్బంధం లేకపోవటంవల్ల మిగిలే మేధాశక్తిని ఆంధ్రులకు అర్పించితే నూతనయంత్రాలతోనేమి నూతనసిద్ధాంతాలతో నేమి పాశ్చాత్యజాతుల చకితులజేసి మాతృభూజ మనయువకులు గావించగలరు

ఈసంచికలో సయిన్సు అనగా భౌతికశాస్త్రం-సర్వసం శేయమన్సఅను సంపాదకీయం సుప్రసిద్ధ శాస్త్రవేత్తయగు గెలీలియో జీవితం, మలేరియాను గురించి డాక్టరు చెన్నాప్రగడ సుబ్బారావుగారి వ్యాసం, విశ్వపర్యటనం-చంద్రలోకయాత్ర పురుగులను తినే మొక్కలు, సూక్ష్మజీవులు, వెలతేనియుము- నాగరికతకుమూలం వైజ్ఞానిక సాధనసామగ్రి సూక్ష్మదర్శకం యంత్రం అనేవ్యాసాలు విజ్ఞాన సంగ్రహం-సులభయోగాలు మున్నగునవి గలవు వెలలేని యిరువదియెంచి యిరవైకోసం ... రంగా ప్రాస్తే శాలం కేది

భారత భాగవత, రామాయణాదులలో వివిధశాస్త్రాలను గురించి ఆగ్రంథములు తయారుచేసిన రోజులలో కలిగినఅభివృద్ధిని సామాన్యప్రజలకు అర్థమయ్యేటట్లు చర్యలనేకములు గలవు ఉదాహరణకు- పిండోత్పత్తి క్రమం-మున్నగునవి అట్టివాటి ఒక్కొక్క విషయం చొప్పున తీసుకొని- వేదపరిశోధనలకు-అనాదిసిద్ధాంతాలకు గలభేదం సవివరంగా వర్ణించుతూ, వాస్తే గ్రామ ప్రజలు నాచరించుకొన్న మూఢనమ్మకాలు సటాపంచలైపోతయి సంపాదకులు యీవిషయం ఆలోచిస్తారని ఆశించుతాము.

సం కృ.

ప్రతిభ

సంపుటి ౨ సంచిక ౨.

(అక్టోబరు నెల ౧౯౩౭)

సంపాదకులు తెలికిచర్ల వెంకటరత్నంగారు సాహిత్యసాహిత్యపత్రిక ప్రతి మూడునెలలకొకసారి ప్రకటింపబడును

సంవత్సర చందా-రు ౨

విడిసంచిక- అ, ౧౦.

రెండో సంపుటిలోని రెండవసంచికను కృతజ్ఞతతో నందుకొంటిమి ఆకారము, అచ్చు ఆకర్షణీయముగా ఉన్నాయి చందాకూడ సరసముగా నేఉంది. ఆంధ్రలోకానికి చిరపరిచితులైన, సుప్రసిద్ధరచయితల కథలు, పద్యాలు, గేయములు గలవు హాస్యరసాస్పదమైన- దర్శనాలు ఆశేకథలో మాసిపోతున్న తెలుగుల దర్బారులు సుశీమాణిక్యం వరసింహారావుగారు ఆంధ్రలోకానికి జ్ఞప్తికి తీసుకువచ్చారు. మన ఆంగ్లవిద్యార్థినుల జీవితములోని ఒకభాగాన్ని పోర్ట్రెయిటులో యొక్కవాటి వరసింహశాస్త్రిగారు విశదీకరించినారు, రాయప్రోలు సుబ్రహ్మణ్యంగారు తల్లావఝుల శివశంకరశాస్త్రిగారి "పద్మావతీ చరణ చక్రవర్తి" అను పద్యనాటికను గురించిన విమర్శ ఆనాటికను చదవటానికి ఉత్సాహం కలిగిస్తుంది. పుచ్చా వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారి భరత సంగ్రహం" చాలాదీర్ఘంగాఉంది కోడాలి ఆంజనేయులుగారి ఆశాదేవి, శ్రీరంగనారాయణ బాబుగారి "దేశమాత" పురిపండా అప్పలస్వామిగారి దైవమనేగీతాలు దేశంలో వ్యాపిస్తున్న సామ్యవాదభావాలు, కవుల హృదయాలను కదలించుచున్నాయని, దేశం కష్టసుఖాలతో సంబంధం లేకుండా- అమాయకతాల లోనో లేకపోతే విరహవీచికలలోనో మునిగివుండే కవుల కాలంపోయి, ప్రజలఆశలను, ఆదర్శాలను అర్థంచేసుకొని వారిని ఉత్తమమార్గాల తీసుకొనిపోగలిగిన కవులు వస్తున్నారని చాటుతున్నాయి

ప్రతి సంచికలోను వ్యావహారిక భాషలో దక్షిణాది గ్రంథాలవ్రాసిన ఒకరచయిత జీవితచరిత్ర-వారి గ్రంథవిమర్శనము సుప్రసిద్ధ ఆంగ్లకావ్యకర్తలలోని ఒకరి జీవితము- వారి కావ్యసమీక్ష ఉంటేబాగుంటుందనుకుంటాము. కవి కోటోలు అన్యవాఙ్మయ చరిత్రలనుకూడా ప్రకటిస్తే యితరదోలుగున్న కవుల అంగ్లకర్తల పోకడలు అంధ్రమేనచ్చినవారికి తెలుస్తూ ఉంటాయి.

కలంపోటు

కలంపోటు — మూడు రంగాల చిన్ని నాటిక

గ్రంథకర్త— శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు

దొరుకుచోటు కళాభివర్ధని పరిషత్తు

ఇన్నిస్పేట — రాజమండ్రి

వెల — ౦-౨-౦

౧౯౩౭ జనవరిలో ఈనాటిక భారతిలో ప్రచురింపబడింది. శాస్త్రిగారు చాన్నాళ్ళ విశ్రాంతి తరువాత గ్రంథ రూపంలో ప్రకటించారిప్పుడు- కథలు-నాటికలు వ్రాయటంలో శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు సిద్ధహస్తులు-వారికథలు ఏఇంగ్లీషు-ఏబెంగాలీ-ఏహిందీ కథలకో అనుకరణాలు కాక, నిండు తెనుగుతనంతో ప్రకాశిస్తో వుంటాయి

అందుకోసమే వారి భాషలోవున్న జిగి బిందుకనం, యితరుల రచనల్లో కనపడటం లేదు

ఆంధ్రకవులు, పొట్టిదద్దమ్మలు కారనీ, మహామేధావులూ, ప్రతిభాశాలులూ అనీ, నిరూపిస్తుంది ఈనాటిక.

మహామహా సామ్రాజ్యాల్నే కల్లక్రిందులు చేసిన ప్రాచీన తెనుగుకవుల ప్రతిభని-దశదిశలా ప్రసరింపచేస్తూవుంది ఈ నాటిక-

రసబంధురమైన ఈచిన్ని నాటికను- కడు హృద్యంగా అఖిలఆంధ్రావని ప్రేమించిన శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు మిక్కిలి వంద్యులు.

"అపర చార్లెస్ ది సెకెండ్"

జర్మనిఅమెరికాసంబంధములు విషమించునా?

వాషింగ్టన్ జన ౧౫

ఇదివరకు జర్మనియందు అమెరికా ప్రతినిధిగాయుండిన విలియం డాడ్ న్యూయార్కు నగరమునందు ౧౨ వతేదీన బహిరంగసభయందు జర్మనియందు గల నాజీ హిట్లర్ గురించియు, నిర్వహించిరి అచ్చట జర్మనీప్రతినిధి అమెరికా ప్రధానామాత్యులగు కార్డెల్ హాల్ గారితో డాడ్ గారి యుపన్యాసము వదంతుసారముగా గలదని తెలిపిరి. కాని ప్రధానామాత్యులు డాడ్ గారు ప్రతినిధిత్వము మానుకొనినారనియు, పౌరునిగా వారి యుపన్యాసమునకు సంపూర్ణస్వాతంత్ర్యముగలదనియు, ఆటంకపరచ వీలులేదనియు నుడివిరి జర్మని ప్రతినిధిగారు తమ ప్రభుత్వమునకీవిషయమంతయు వివరముగా తెలియబరచిరి.

డాడ్ గారు హిట్లరు పరిపాలనముగల దేశమునందు జరిగినమార్పులు వివరించుచు "వీరు పూర్వపు చక్రవర్తులవన్ను నిరంకుశులు, క్రూరులు, ౧౭వ శతాబ్దమునందు ఇంగ్లాండునందలి రెండవ చార్లెస్ తన ౨౦ సంవత్సరముల పరిపాలనమునందెందరిని యురితీయించెనో, ఎందరిని కార్యగారమున చెనో అంతకు మించి హిట్లరు తన శతృవులగా నిర్ణయించి ౫ సంవత్సరములలో చంపించి ధ్వంసమొనర్చెను. దేశమునందు జరుగుచున్న క్రౌర్యములు, అత్యాచారములు, అక్రమములు వర్ణనాతీతము"లని నుడివిరి.

రాజకీయ ఖైదీల విడుదల ప్రతిపాదన

పంజాబుప్రజల సమిష్టి ఆశయప్రదర్శనము

లాహోరు జనవరి ౧౬

పంజాబు రాజకీయ ఖైదీల విడుదల సంఘ పక్షమున జనవరి ౨౭వ తేదివాడు శాసనసభా మందిరముయొక్క రాష్ట్రీయుల సమిష్టిప్రదర్శనము జరుపు నేర్పాటు గావించుటకు కృషి గావించబడుచున్నది.

ఈప్రదర్శనమునందు భాగము గైకొనుటకు తెలుపబడుచున్న సంస్థలలో పంజాబుకర్షకసంఘము, పంజాబు కాంగ్రెసు సోషలిస్టుపార్టీ, పంజాబురాష్ట్రీయ కాంగ్రెసు సంఘము, అకాలీదళము, దేశభక్త పరిహార సహాయకసంఘము, మజ్లిస్-అహ్రార్-ఇస్లాం హిందు సంస్థలుగలవు.

పంజాబురాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షులగు డాక్టరు సత్యపాలు, పంజాబు కాంగ్రెసు సోషలిస్టుపార్టీ ప్రధానకార్యదర్శులగు మున్షీ అహమదుద్దీన్, రాష్ట్రీయ కర్షకసంఘ ప్రధానకార్యదర్శులగు కర్తారుసింగు గారలు రాజకీయ ఖైదీల విడుదలనుకోరు యీప్రదర్శనమునందు పాల్గొనవలయుననికోరుచు ఒక విజ్ఞప్తిని ప్రకటించిరి.

జిల్లాలనుండి ప్రదర్శనమునందు పాల్గొనుటకై వచ్చుచున్న ప్రజల నివాసమునకై డిల్లీదర్వాజకు వెలుపలనున్న పురపాలకసంఘ తోటలో గుడారములు నిర్మింపబడినవి. ఫిబ్రవరి మొదటి వారములో అఖిలభారత రాజకీయఖైదీల విడుదల మహాసభ సమావేశపరచుటకు యేర్పాటు చేయబడినది.

సరిహద్దురాష్ట్ర గ్రామోద్ధరణ ప్రణాళిక

కాంగ్రెసు మంత్రివర్గ కార్యక్రమము

పెషావరు జనవరి ౧౭

సరిహద్దురాష్ట్ర ప్రభుత్వమువారు, నిరక్షరాస్యతోల్లంఘనోద్యమ సమయమున పదవీచ్యుతులుగావింపబడిన లంబరుదారులను పునః నియమించుటకై సంకల్పించుకొనినట్లు రూఢిగా తెలియుచున్నది.

రాబోవు శాసనసభ సమావేశమునందు లంబరుదారుల ప్రభుత్వపక్షమున నియోజింపబడుటకు మాకుగా ప్రజలచే యెన్నుకొనబడవలయునని సూచించు అనధికార బిల్లు శాసనసభ ప్రతిపాదింపబడనున్నదనియు, కాంగ్రెసు మంత్రివర్గమువారు రాష్ట్రమునందంతటను జేబదారుల నియామకమును రద్దుపరుప సంకల్పించుచున్నారనియు తెలియుచున్నది. ఈసూచనలు అమలులోనికివచ్చిన సరిహద్దురాష్ట్ర గ్రామోద్ధరణకెంతయో అనుకూలత యేర్పడునని రాష్ట్రీయులు ఆశించుచున్నారు.

షహీదుగంజు సత్యాగ్రహము

ఇప్పటికి ౧౩౦ గురు అరెస్టు చేయబడిరి

లాహోరు జనవరి ౧౭

షహీదుగంజునందు ప్రార్థనసలుపుటకై షహీదుఖానా మసీదునుండి బయలుదేరిన అహ్రారు పంచక ౨౭వ జత్థా డిగ్గీదర్వాజమందు అరెస్టు చేయబడెను.

షహీదుగంజు ఉద్యమముప్రారంభింపబడిన నాటినుండి నేటివరకు ౧౩౦గురు అరెస్టుచేయబడిరి.

సహజానందు రాజీనామా

పట్నా జనవరి ౧౭

బీహారురాష్ట్ర కాంగ్రెసు కార్యకారిణీసభ్యులు శ్రీ స్వామి సహజానందముగారొసగిన రాజీనామా నేడు కమిటీవారంగీకరించిరి

దక్షిణాఫ్రికా ఏజెంటు

జనవరి అంతమున పదవిని విరమించుకొనెదరు

జోహన్సుబర్గు జనవరి ౧౭

ప్రస్తుతము దక్షిణాఫ్రికా ఏజెంటుగనున్న సయ్యదు రజాఅలీగారు తమ పదవిని విరమించుకొని జనవరి మాసాంతమున భారతదేశమునకు బయలుదేర నున్నారు

హైకమీషనరులగు క్లార్కుగారు రజాఅలీగారికి విందొసగిరి, ఈవిందునందు జెనరల్ స్మట్సుగారు కూడా అతిథులుగా నుండిరి.

గోలకొండపత్రిక

ఈశ్వర నామ సం॥ర పుష్య బ॥ ౫

గురువారము

పూటపద్ధతి

మన రాష్ట్రములో ప్రాథమిక విద్యాపద్ధతిలో కొంత ముఖ్యమైన మార్పు చేయుచున్నారు. ఆ మార్పునుగురించి విద్యాశాఖవారి ప్రకటనను నేసవో ప్రకటించియున్నాము. ఇప్పటి పద్ధతి ప్రకారము ప్రాథమిక తరగతులలో అనగా ఓనమాల తరగతినుండి నాల్గవ తరగతివరకు అనేక స్థలములలో అయిదు తరగతులకు ఇద్దరు ఉపాధ్యాయులుండుటకు మారు యే యిద్దరో ముగ్గురో యుండుట తటస్థించుచున్నదని తెలిపియున్నారు. దీనికి కారణము ప్రభుత్వమువారి ద్రవ్యాభావమేయనియు గలదు. అందుచేత ఈ పద్ధతియందు ఇప్పుడుండు ఉపాధ్యాయుల చేతనే అన్నితరగతులకును చదువు చెప్పింపబడును. ఎట్లు అనగా రెండు మూడు తరగతులు ఉదయము ౭ గం॥లనుండి ౧౧ గంటలవరకు తక్కిన తరగతులు, మధ్యాహ్నము ఒంటి గంటనుండి ౪ గంటలవరకును బోధించుట కేర్పాటుచేయబడుచున్నది. ఈ పద్ధతినే "పూటపద్ధతి (షిఫ్టుసిస్టం)" అని శాస్త్రీయముగా వ్యవహరించుచున్నారు.

ఈసందర్భములో కొన్ని విషయములు ప్రభుత్వమువారితో మనవిచేసుకొనుచున్నాము.

విద్యాప్రచారార్థము మన ప్రభుత్వము వారు ౧౩౪౩ ఫసలీలో రూ. ౧౦౩౭౩౬౯౦ లు వ్యయముచేసిరి. ఈమొత్తము హెచ్చుగా కనపడినను, భారతదేశమునందు కొన్ని సంస్థానములలో తమ ఆదాయము నందు ఇంతకన్నను హెచ్చుభాగము వ్యయము చేయుచుండుట మనకు నూతనముగాదు. విదేశములదింకను హెచ్చుగావ్యయము చేయబడుచున్నది. ఒకలండను నగరములోమాత్రమే ౧౨ కోట్లరూప్యములు ప్రతిసంవత్సరము విద్యకై వ్యయము చేయబడుచున్నది. ఏది ఎట్లున్నను మన రాష్ట్రములోని విద్యావ్యయము హెచ్చని అంగీకరించినను, ఎక్కువ వ్యయము చేయబడదని నిర్ణయించు కొనినను ప్రాథమిక విద్యపై మాత్రము ఎక్కువగా వ్యయము చేయుటావశ్యకము.

౧౯౩౧వ సంవత్సరమందలి లెక్కల ప్రకారము ప్రపంచములోని ముఖ్యదేశములలో విద్యార్థులపై వ్యయముచేయునట్టి ద్రవ్య మీవిధముగా గలదు.

దేశము	ప్రతివిద్యార్థిపై వ్యయము
అమెరికా	రూ. ౨౬౪
కెనడా	౧౯౯
ఇంగ్లాండు	౧౬౨
రష్యా	౧౧౭
జపాను	౬౭
ఇండియా	౨.౨.౩
నిజాంరాష్ట్రము	౩౧

మన రాష్ట్రములో వివిధవిద్యాశాఖలపై ఈక్రిందివిధముగా వ్యయము చేయబడుచున్నది.

ప్రైమరి పాఠశాలలపైన		౭౯౪౪౮౭౮
మాధ్యమిక	,,	౧౧౭౬౧౧౪
ఉన్నత	,,	౧౬౭౩౬౮౮
కళాశాలలు		౧౨౧౫౦౮౮
కళాశాలలో ప్రతివిద్యార్థిపై		౬౬౩.౯.౧
ప్రాథమిక పాఠశాలలో	,,	౯.౧౩.౧

దీనివలన ప్రాథమిక పాఠశాలలపై ఎంతకనిష్ఠముగా ద్రవ్యము వ్యయించబడుచున్నదో తెలియగలదు. ప్రాథమికవిద్యయే దేశాభ్యుదయమునకు పునాది. అది నిర్లక్ష్యము చేసి పైతరగతులపై శ్రద్ధవహించిన, అది పునాదిలేని మహాసౌధమువలె నుండును. కావున ప్రాథమికవిద్యకు ద్రవ్యము తక్కువపడిన ఇతరశాఖలలో వ్యయము తగ్గించి దీనికై వినియోగింపవలసి యుండును. ఉస్మానియా కళాశాలలకై వినియోగింపబడు కోట్ల ద్రవ్యము తగ్గించుకొనవచ్చును. రాష్ట్రాభివృద్ధి బంగ్లాలపైనలేదు. అది జనులపై నున్నది. రాష్ట్రముయొక్క కీర్తి తోలచిన రాళ్లలోనుండదు. అది రాష్ట్రీయుల శక్తి సామర్థ్యములపై యాధారపడియుండును. మరియు కళాశాలలలోని ప్రొఫెసర్లపైనను, విద్యాశాఖాధికారులపైనను గొప్పగొప్ప జీతములకై చాల ద్రవ్యము వ్యయము చేయబడుచున్నది. మద్రాసురాజధానిలోని పద్ధతిప్రకారము ౮౦౦ రూపాయలపై నూటికి ౫ మండి ౩౦ వరకును కోతలు కోసిన ఏమియు ప్రమాదముండ నేరదు. ఇంతేగాక విదేశములలోని విద్యాసంస్థలకిచ్చు ద్రవ్యమును నిలిపివేసిన తప్పుకానేరదు. మన రాష్ట్రములోని విద్యావంతుల సంఖ్య నూటికి ౫ మందికన్న హెచ్చుగా లేనప్పుడు, మనప్రాథమికవిద్యకై ద్రవ్యము చాలనప్పుడు ప్రభుత్వమువారు భారతదేశములోనివికాని, విదేశములలోనివికాని అయినట్టి విద్యాసంస్థలకై ఏమియు ద్రవ్యమీయరాదు. తనకుమాలిన ధర్మము ప్రపంచములోను లేనప్పుడు మనకు మాత్రము అట్టిధర్మము వర్తింపనేరదా? భారతదేశములోని సంస్థలకు మరల మనవద్ద ద్రవ్యమునిలువయుండినపుడు ఇచ్చుకొనవచ్చును.

ఇక రెండవ విషయము రాష్ట్ర విద్యావిధానములో జాగీర్లు చేరనేలేదు. ఇది గొప్పలోటు. ఈజాగీర్లలోని విద్యావిహీనతవలన నిజాము సర్కారువారికి కూడ అపకీర్తి సంభవించుచున్నది. రాష్ట్రములో నూటికి ౫ మంది మాత్రమే విద్యావంతులనిన అది జాగీరుల లోని హీనస్థితులవలననే ఏర్పడినది. జాగీరులలోగాని, సంస్థానములలోగాని, పాయగాలలోగాని, తుదకు సర్ఫెఖాసులోగాని సరియైన విద్యాబోధయు, శ్రద్ధయులేదు. అనేక జాగీర్లలోని గ్రామములలో బళ్లులేనేలేవు. కొన్ని పెద్దపెద్ద సంస్థానములలో నెలకు వేయి రూపాయలుకూడ విద్యపై ఖర్చు యినట్లు కానరాదు. కావున సంస్థానములలో ప్రతిగ్రామమందును ఒకప్రాథమిక పాఠశాల నిర్బంధముగా పెట్టించి వాటి నిగరాని విద్యాశాఖవారు చేయవలసియుండును. పూర్వము సంస్థానములను జాగీర్లనుపాయిగాలు ప్రభువులుదానము చేసినపుడు జాగీర్దార్లకు కేవలము రైతులనుండి ద్రవ్యములాగుకొనుటకు మాత్రమే హక్కియ్యలేదు. రైతులఆరోగ్యము విద్యాభివృద్ధి, వ్యాపార సౌకర్యము, వ్యవసాయాభివృద్ధి వగైరాలయు జాగీర్దారుల జిమ్మాయైయున్నవి. ఈమాటలు సనదులోలేవే అనివాదన చెప్పును. అట్లైన ఇతపన్నువసూలుచేయవలెనని గాని ఈవిధమైన పట్టీలువసూలు చేయవలెననికాని మున్నగు విషయాలుకూడ సనదులలోలేవు. కావున జాగీర్లలోని అష్టదరిద్రులైన రైతుల విషయమై కూడ మన ప్రభుత్వమువారు శ్రద్ధవహించవలసి యుండును

ఇక మూడవవిషయము. ప్రాథమిక విద్యలోనైనను మాతృభాషద్వారా విద్యపూర్తిగా చెప్పింపవలసి యుండును. ఉర్దూ మొదటితరగతినుండి దినమొక గంటకాలము ఉర్దూరాని వారికి చెప్పించిన తప్పులేదు. అదేవిధముగా ఉర్దూ మాతృభాష కలవారికి దినము ఒకగంట ఆజిల్లాభాషలో నిర్బంధముగా విద్య చెప్పించవలసియుండును. ఈ ప్రకారము ప్రైమరీ పూర్తియగు వరకును చెప్పించవలెను. కాని మనరాష్ట్రములోని పద్ధతిఅంతగా బాగున్నదని అనుటకువీలు లేదు. ఉర్దూరానివారు రెండవ తరగతివరకును, ఓనమాలనుండి తమ మాతృభాషలో చదివి తర్వాత ఉర్దూను గానుమరల వెనుకకుతిరిగి అలిఫ్బేలనుండి మొదలుపెట్టుకొని రావలసియుండును. ప్రైమరీ అంతమువరకుమాతృభాషలో విద్యచెప్పింపబడునను కొనుచున్నాము. ఎప్పుడో యెన్నడో.

ఇక నాల్గవ విషయము. పాఠశాలల కాలము పూటపద్ధతిలో రెండు భాగములుగా విభజించుచున్నారు. పొద్దునమండి ౧౧ వరకు, మధ్యాహ్నము ౧ నుండి ౪ వరకు ఏర్పాటు చేసినారు. ఇట్లు చేయుటవలన బాలురకు "తల్లిదండ్రుల వృత్తులలో సహాయముచేయుటకు అవకాశముకూడ కలుగగలదు" అని తెలిపియున్నారు. కాని మనరాష్ట్రములలోని గ్రామములలోని పరిస్థితులను జూచిన అట్టి అవకాశములు ఈ పూటపద్ధతివలన దొరకునట్టులేదు. సాధారణముగా పల్లెలలో, వ్యవసాయకులలో కూలినాలి చేయువారుకాని యితర వృత్తులవలన జీవించువారుకాని ప్రొద్దుట ౧౦ గంటలకు భోజనముచేసుకొని సాయంత్రము ౫ గంటలవరకు పనిపాటలు చేయుచుందురు. ఇది దృష్టిలోనుంచుకొని ప్రభుత్వమువారు గ్రామ పాఠశాలల కాలమును మార్చిన బాగుండును అనగా ప్రతిదినము ప్రొద్దున ౭ గంటలనుండి ౧౦ వరకును సాయంత్రము ౪ నుండి ౭వరకును ఈ ప్రకారముగా ఏర్పాటుచేసిన విశేషముగా అనుకూలత ఏర్పడగలదని మావిశ్వాసము. లేదా ప్రభుత్వమువారు తహసీళ్లద్వారా గ్రామజనుల కేకాలములలో బళ్లకాలము ఏర్పాటుచేసిన బాగుండునో విచారణ చేయించిన బాగుండును. అదే విధముగా పాఠశాలలకు సెలవులుకూడ ఏయే కాలములలోపల్లెలలో పనిపాటలు విశేషముగా నుండునో అప్పుడే ర్పాటుచేసి యేయే కాలములలో పల్లెలలో పనులుండవో అప్పుడు బళ్లను బాగుగా సాగించునట్లు ఏర్పాటుచేసిన బాగుండునని మేమిదివరకే రెండుమూడు పర్యాయములు మనవిచేసికొని యున్నాము.

పాలీతానాలో పన్నుల నిరాకరణోద్యమము

రాజప్రాసాదముముందు రైతుల నివాసము

రైతునాయకుల నిర్బంధములు

అహమదాబాదు జన ౧౬

కాఠియావాడులోని పాలీతానా సంస్థానమునందు తాచయవాద్యా గ్రామరైతులు భారమగుచున్న పన్నులను చెల్లించుటకు నిరాకరించుచు మహోద్యమమును ప్రారంభించినారు. గ్రామ రైతులందరును భార్యాపుత్రులతో సహా పాలీతానాకు వెడలి రాజప్రాసాదముముందు నివాస మేర్పరచుకొని యున్నారు. [illegible] దినములనుండియు ఈస్థితియే గలదు. న్యాయము ప్రదానమునకై సంస్థానాధిపతిని వేడుకొనుచున్నారు. తుట్టతుదకు పాలీతానా నగరప్రముఖుల కృషిపై భూమిపన్ను విధానమును మార్చి పునరాలోచించుటకై యొక విచారణసంఘము నేర్పరచవలయునను సూచనను సమ్మతించి సంస్థానప్రభుత్వము వారు ప్రకటించిరి. కర్షకనాయకులు విచారణ సంఘమువారిని కొన్ని ప్రాతిపూర్వకముగ ప్రశ్నలను పంపుకొనగా వాని కుత్తరములనొసగ వారు నిరాకరించిరి. సంభాషణలు అంతమొందగనే తాచయవాద్యా గ్రామాధికారులు రాజీనామా నొసగిరి.

కర్షకులు అందోళనకు పూనుకొని అందోళన నిర్వాహణకై ఒకట [illegible] యేర్పాటుచేసి ఇందులకై [illegible] రాజద్రోహనేరము వారిలో [illegible] ముగ్గురు కర్షక నాయకులను అరెస్టుచేసియున్నారు ఒకనాయకుని దేశ

అల్పసంఖ్యాకుల సత్వసంరక్షణ వాగ్దానము

మాత్యూణము చెల్లించుటకు దేశీయులందరు వెంటనే కాంగ్రెసునందు చేరవలయును

నెహ్రూ పండితుని హితవు

లఖ్నో జన ౧౪

"ఒకవేళ మీరిది షయమును పరిష్కరించకున్న మీరందరు రాజీనామాలొసగి మా లవిగ్రహములు గా గృహములలంకరింపుడు, మీమిరోకింక మీ కర్తవ్యమును గ్రహించ వలయును. రెండు సంవత్సరములనుండి నే నీయుద్యమభారము మోయుచున్నాను ఇకనిదిని ముందు భరించజాలను కాని కాంగ్రెసుప్రతినిధులీభారమును వహించవలయును రాష్ట్రీయ కాంగ్రెసుసంఘములు పునర్నిర్మాణము టక్కవసరము కాంగ్రెసువారు తమబాధ్యతలను గుర్తెరింగియే పదవీస్వీకరణ మామోదించిరి ఈపదవులు గ్రహించినందులకు వారుభీతావహులగుచున్నారని కొందరభిప్రాయపడుచున్నారు. ఇది నిజమేకాని యీభీతావహము పదవీస్వీకరణమువలనగాదు అపదవులు వీరిని తప్పుదారి నూచించకుండుటకే ఆ ఆలజడి గలదు. పదవులవలన కాంగ్రెసునకపార శక్తిసామర్థ్యములు, బలము యేర్పడినది. దీనివలన జీవితమందొక నూతనతేజమేర్పడినది" అని పండితజవాహర్లాలు నెహ్రూగారు హరిపుర కాంగ్రెసు ప్రతినిధుల సంబోధించుచు బలికిరి.

సంయుక్తరాష్ట్రపు కాంగ్రెసుఅధ్యక్షుని యెన్నికవిషయమై సభ్యులలో కలిగిన భేదాభిప్రాయములు, మనస్పర్ధలు అసహ్యకరములని మందలించుచు "మీరందరు మీయందలి యమూల్య శక్తి వంచనలను దుర్వినియోగ మొనరించుచున్నారు. ఇంతేగాక ఇట్టి దుర్వినియోగమువలన దేశమునందు పరిస్థితులు విషమించుచున్నవి రెండుమూడువత్సరములనుండి శాంతముగానుండిన వాతావరణమును మీరనవసరముగా కలుషితము చేయుచున్నారు" అని హెచ్చరించి "ఈ చెయిదములు మీకెంతమాత్రము తగవని" తలంచుటకు దుఃఖావహము"ని చింతించిరి.

మతసంబంధవిషయములను, జిన్నాగారి సంప్రతింపులనువివరించుచు"ఈవిషయములను నేను పత్రికలద్వారా ప్రచారమొనరించుట సరికాదని యెంచుచున్నాను ఇట్టివి వెంటనే పత్రికలవారాపివేయవలయును. గతవత్సరము మహమ్మదీయులవిషయమై కాంగ్రెసు ప్రయత్నించుటవసరమని అపరిస్థితులలో నుడివియుంటిని. ముస్లింలీగు వారిస్థలములలో ప్రచారమొనరించుటకు బూనుకొనిన నేనంతగా లెక్కించను. కలకత్తాయందీవత్సరమే జిన్నాగారు విషయములు చర్చించుటకు నన్నాహ్వానించిరి కాని అదినేను గ్రహింపజాలకున్నందులకు చింతిల్లుచున్నాను. దానివలన కాంగ్రెసున కేమియును హానికేర్పడినటులు నేరమారోపించిరి ఇంతేగాక దేశమందు యీసంస్థ కొందరితో చర్చించుట కిచ్చగించదని నిశ్చయించిరి. అల్పసంఖ్యాకుల విషయములో వీలున్నంతవరకు వారిసత్వముల సంరక్షించి తగుహక్కుల ప్రసాదించుటయే కాంగ్రెసు మూలతత్వమనుట నిర్వివాదాంశము జిన్నాగారి ప్రత్యుత్తరము ప్రత్యుత్తరమెన్నటికి కొరాలదు. పండితులింకను మనుపటికంటె నే గలవు ఇచ్చుట యేవిషయము రహస్యము గాలేదు. అన్నియు ప్రజాభిప్రాయమునకు బహిరంగముగానే గలవ"ని బలికిరి.

"కాంగ్రెసు తనమూలతత్వము నే మార్పి చేయుచున్నదనుట గొప్పపొరపాటు. నిందాస్పదము"ను లక్నో ప్రతినిధులకుమారు అఖిలభారత కాంగ్రెసుకమిటీకి ౧౬౧ మంది సభ్యులఎన్నికవిషయమై "ముస్లింలఅధ్యర్థులకు బలయు అవకాశములు, సౌకర్యములు కలిగించుటయే సంయుక్తరాష్ట్ర కాంగ్రెసుపాలసీ అనవచ్చును. ఖద్వాయి, ఇమాం, హాఫీజ్ రహమాన్, అష్రఫ్, అబ్దుల్ లతీఫ్, గులాంనిద్దీల యెన్నికల విషయమై పాయమొనర్పబడును"ని నుడివిరి.

సామ్యవాదులు: సుభాషుచంద్రబోసు.

సామ్యవాదుల ఆశయములతోను, విధానములతోను బోసుగారు ఏకీభవించుట

బోసు, డివెలరా సంప్రతింపు

లండన్ జనవరి ౧౪

కాంగ్రెసు సోషలిస్టుపార్టీ లండను ప్రతినిధుల సమావేశమునందుపన్యసించుచు భావికాంగ్రెసు అధ్యక్షులగు శ్రీ సుభాషుచంద్రబోసుగారు కాంగ్రెసునందు సోషలిస్టుపార్టీ యుండుట న్యాయమని సమర్థించిరి.

శ్రీ బోసుగారు తమఉపన్యాసమునందు తాము చాలకాలమువరకు కాంగ్రెసునందు వామపక్షమునకుచెందిన భారతప్రముఖులతో సహా కౌరముగావించుచుదేశాభివృద్ధికికృషిసలిపితిమనియు తాము సార్టీయొక్క విధానములను, ఆశయములను ఒప్పుకొందుమనియు ప్రకటించిరి.

భారతదేశము, సీలోనుమధ్య సామీప్యసంబంధములను దృఢపరచుటకు శక్తివంచనలేకుండ కృషిని గావించిరి. పోలీసువారు కాంటర్బరి ఠాణాను కాపాడుటకై సంకల్పించుకొని యున్నారు

డివెలరా, బోసు సంప్రతింపు

దా కృషి సలిపెదమని శ్రీ సుభాషుచంద్రబోసుగారు "లంకా సమ సమాజ" ప్రతినిధులకు విశ్వాసమును గలిగించిరి.

డివెలరాగారి ఆహ్వానముపై ౧౬ వతేదివాడు వారినివాసగృహమునందు శ్రీ సుభాషచంద్రబోసుగారు ఒకగంటవరకు డివెలరాగారితో సంభాషించిరి. పత్రికాప్రతినిధి బోసుగారిని దర్శింపగా సంభాషణ సంపూర్ణముగా వ్యక్తిపరముగా నుండెనని తెలిపిరి.

డివెలరాగారును తానును పూర్వస్నేహితులమనియు, అందుచేతనే బోసుగారు త్వరలోనే భారతదేశమునకు వెళ్లనుండుటచే తనను యమును పురస్కరించుకొని డివెలరాగారిని దర్శించుకొంటిమనియు తెలిపిరి డివెలరా, బోసుగారలకు భారతదేశవిషయమున అత్యంతాభిరుచికరమైన సంభాషణ జరిగినది కాని రాజకీయసమస్యలు చర్చింపబడెనా లేదా యను విషయమును ప్రకటించుటకు బోసుగారు అసమ్మతి ప్రకటించిరి.

బోసుగారి ఆగమనము

కలకత్తా జన ౧౬

ఇటీవల శ్రీ సుభాషుచంద్రబోసు గారివద్దనుండి యేతెంచినవర్తమానమునుబట్టి బోసుగారు లండనునుండి ౧౯వ తేదివాడు బయలుదేరి ౨౨వ తేదివాడు కరాచిచేరెదరని తెలియుచున్నది

హరిపురమునందు సమావేశముగానున్న అఖిలభారతజాతీయమహాసభకు శ్రీబోసుగారధ్యక్షులుగానుండవలయునని బెంగాలు, సంయుక్తరాష్ట్రముల ప్రతినిధులు ఏకగ్రీవముగా తీర్మానించుకొనిరి

షాహ ఫారూఖు ఖలీఫాగా ప్రకటింపబడుట

ఈజిప్టు ప్రజల సంతోషము

కెయిరో జనవరి ౧౮

నేడు మసీదుల్జహరునందు ప్రభుత్వ మతాధికారి హాజు సమయములో ప్రపంచ మహమ్మదీయులు వీరిని (షాహ ఫారూఖును) రాజుగను, నాయకుడుగను! ఇస్లాం ముఖ్యునిగను తలచుచున్నారని ప్రకటించినపుడు ప్రజలు సంతోషమును ప్రకటించిరి. "షాహ ఫారూఖు వర్ధిల్లుగాక" "ఖలీఫా వర్ధిల్లుగాక" అను నాదములు మిన్నుముట్టెను.

షాహ ఫారూఖుగారు నమాజానందు షాల్గొనిరి అంతకుపూర్వము వారు సైనికులతో ప్రమాణమును గైకొనిరి

ప్రాధమిక, ఉన్నత పాఠశాలలలో వృత్తి విద్య

బొంబాయి ప్రభుత్వమువారు విచారణ కమిటీ నేర్పరచుట

(స్వకీయ విలేఖరి)

బొంబాయి జన ౧౮

బొంబాయి ప్రభుత్వమువారు వార్ధా విద్యా మహాసభవారు నియోగించిన జాకీర్ హుసేన్ కమిటీవారి నివేదికయందలి సిద్ధాంతములను ఆమోదించినటులున్నది. వారు అధ్యక్షుడు, కార్యదర్శితో కలిసి ౧౪గురు సభ్యులుగల ఒక ఉపసంఘమును బొంబాయిరాష్ట్రములో ప్రాధమిక పాఠశాలలందును ఉన్నత పాఠశాలలందును బాలబాలికలకు వృత్తివిద్య నేర్ప ఏర్పాటువిషయమై సలహా నొసంగుటకు నియోగించినారు. ఆ ఉపసంఘము జాకీరుహుసేన్ కమిటీవారి నివేదికనుచదివి, సాధారణ విద్యకై ఎంత కాలము వినియోగించబడవలెను, నేర్పదగిన వివిధ వృత్తివిద్యలకు తగిన పాఠ్యక్రమము నెట్లుండవలెను, విద్యకు కావలసిన ఉపాధ్యాయుల నెట్లు తర్ఫీదుచేసి సంపాదించవలెను, ఖర్చు వివరము లేవి—అను యిత్యాది వివరములనుగూర్చి సలహానిమ్మటకు కోరబడినారు.

వర్ధా విద్యా సూచనలపై సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారి చర్య

అలహాబాదు జనవరి

సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారుకూడ వర్ధా విద్యా మహాసభవారు నియోగించిన జకీరుహుసేను కమిటీ నివేదికయందలి సిద్ధాంతముల నామోదించుచున్నట్లే యున్నది.

వర్ధా సూచితప్రణాళికను మూడు నెలల కాలము పరీక్షించగా ప్రభుత్వమువారు నియోగించిన విద్యాబోధన విషయప్రవీణులకు, ఆ ప్రణాళిక సాధ్యమైనదనియు, అచరణీయమైనదనియు కనిపించినదని తెలియుచున్నది. ఇపుడు తెలిసికొనబడిన విషయములను పరీక్షించుటకై రెండు ప్రత్యేకమైన ఉపసంఘము లేర్పాటు చేయబడనున్నవి. ఆ ఉపసంఘములు తమ నివేదికలను సమర్పించిన ... మార్చి నెలలో విద్యా సంస్కరణకు అవసరమైన శాసనము చేయబడును అశాసనము ఏప్రిల్ నెలనుండి ప్రారంభమగును.

ఆ శాసనముచే స్థానిక భాషలలో నొసగబడు విద్యావ్యవస్థ స్థానిక సంస్థలనుండి తొలగించబడి, ఒక కేంద్రసంస్థ అధికారముక్రిందికి తేబడును. అంత రాష్ట్రములో పట్టణ ప్రాంతమునకు సరియైన ప్రతినిధిగ మండలిగల ఒక ఊరును, పల్లెప్రాంతమునకు ప్రతినిధిగమండలిగల నొకయూరును ఏరుకొనబడును. అక్కడ ఖర్చులో స్వయంపోషకమగు నీక్రొత్త విద్యావిధానము యొక్క అచరణ ప్రారంభించబడును,

మొదట విద్యాబోధన పద్ధతుల నేర్పు కేంద్రకశాలలలో పాఠ్యక్రమము మార్చబడును; ఉపాధ్యాయులకు క్రొత్త పద్ధతిప్రకారము తర్ఫీదు ఒసగబడును. ఇపుడు ౪౦౦౦౦ మంది ఉపాధ్యాయులే లభించుచున్నారు, క్రొత్త విధానముక్రింద ౩౦౦౦౦ మంది ఉపాధ్యాయులకు తర్ఫీదు ఇప్పించబడును.

ఇపుడు సంవత్సరమునకు ౧౪౦౦౦౦౦ మంది విద్యార్థులకుమాత్రమే విద్య యొసగబడుచున్నది. క్రొత్త విధానముచే అసంఖ్యను ౫౦౦౦౦౦౦కి తేవలెనని ప్రయత్నము.

ఇపుడు ప్రాథమికవిద్యకై ఆ విద్యార్థి కొక్కొక్కనికి దాదాపుమీద సంవత్సరమునకు రూపాయలు ఖర్చు ఆగుచున్నది. క్రొత్త విధానముచే అఖర్చు ముగ్గురికి సరిపోవలెనని అభిప్రాయమైయున్నది. ఎట్లన విద్యార్థి చదువుకొనే వృత్తి క్రియలను చేయుచున్నవి.

ప్రభుత్వమువారిచే ఏర్పాటు చేయబడనున్న రెండుకమిటీలు వేర్వేరుగా, ఒకటి ౧వ తరగతి నుండి ౫వ తరగతివరకును, ఇంకొకటి ౫వ తరగతి మొదలుకొని ౧౨వ తరగతివరకును గల విషయములనుగూర్చి అలోచించును.

ఉపసంఘమువారి మొదటిసమావేశము జరిగిన రెండునెలలలోనా నివేదిక సమర్పించబడవలెనని కోరబడినది.

ప్రభుత్వమువారు (౧) ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల తర్ఫీదుఏర్పాట్లనుగూర్చియు, (౨) ప్రయోజనవిద్యనుగూర్చియు సలహా నొసంగుటకై రెండు ఉపసంఘముల స్థాపించదలచియున్నారు. ఈరెండు ఉపసంఘముల సభ్యులను, వారలు విచారించవలసిన విషయములను త్వరలో ప్రకటించబడును.

గోలకొండ గ్రంథాలయము

విజ్ఞానం

సంపుటం ౧. సంచిక ౨.

(సెప్టెంబరు-అక్టోబరు ౧౯౩౮)

సంపాదకులు: కొత్తపల్లి కోదండయ్య గారు

సంవత్సరచందా రు ౪ విడిప్రతి ౧-౨ అణాలు

కార్యస్థానం: రాజమండ్రి,

ఈరోజుల్లో, వాయు విమానాలు టాకీలు (మాట్లాడే సినిమాలు) గ్రామఫోనులు- అంచులలోనో ఢిల్లీలోనో పాడుపాటల హైదరాబాదులోనివారు వినటానికి అవకాశమిచ్చే రేడియోలు, దేశంలోని మారుమూలలకు ప్రాకిపోయినాయి కాని వాటి నిర్మాణానికి, వాడుకకు సంబంధించిన సూత్రాలను దేశభాషలలో ప్రజలకు సుభోధకంగావించి ఏదో దెయ్యమో, దేవతే వాటిని నడుపుతున్నదన్న పిచ్చినమ్మకాలుండటానికి వీలులేకుండాచేసే పత్రిక ఉండటం చాలాఅవసరం. యీవిజ్ఞానం ఆంధ్రభాషకు ఆలోటులేకుండాచేసింది. పాశ్చాత్యజాతుల మహోన్నతికి కారణభూతమైన భౌతికశాస్త్రవిజ్ఞానం. ప్రజలకు అర్థమయ్యేటట్లు వారి మాతృభాషలో చెప్పితే సులభంగా వారు అర్థంచేసుకొని అజ్ఞానంకొరకో అన్యభాషల నేర్చుకోవాలనే నిర్బంధంలేకపోవటంవల్ల మిషతే మేధాశక్తిని ఆంధ్రులకు అర్పించితే నూతనయంత్రాలతో నేమి సూతనసిద్ధాంతాలతో నేమి పాశ్చాత్యజాతుల చకితులజేసి మాతృభూజ మనయువకులు గావించగలరు.

ఈసంచికలో సయిన్సు అనగా భౌతికశాస్త్రం-సంఘం శ్రేయస్సులను సంపాదకీయం. సుప్రసిద్ధ శాస్త్రవేత్తయగు గెలిలియోజీవితం, మలేరియాను గురించి డాక్టరు చెన్నాప్రగడ సుబ్బారావుగారి వ్యాసం, విశ్వసన్యటనం- చంద్రలోకయాత్ర పురుగులను తినే మొక్కలు, సూక్ష్మజీవులు, వెలలేనియినుము- నాగరికతకుమూలం వైజ్ఞానికుల సాధనసామగ్రి సూక్ష్మదర్శకం యంత్రం ఆనేవ్యాసాలు విజ్ఞాన సంగ్రహం-సులభయోగాలు మున్నగునవి గలవు. వెలలేని యినుము సంబంధించి యింకొంచెం వివరంగా వ్రాస్తే బాగుండేది.

భారత భాగవత, రామాయణాదులలో వివిధశాస్త్రములను గురించి ఆగ్రంథములు తయారుచేసిన రోజులలో గలిగినఅభివృద్ధిని సామాన్యప్రజలకు అర్థమయ్యేటట్లు చర్చల నేకములు గలవు. ఉదాహరణకు - పిండోత్పత్తి క్రమం- మున్నగునవి. ఆటినాటి ఓక్కొక్క విషయం చొప్పున తీసుకొని- నేటిపరిశోధనలకు-ఆనాటిసిద్ధాంతాలకు గలభేదం సకారణంగాచర్చించుతూ, వాస్తే గ్రామ ప్రజల నాపరించుకొన్న మూఢనమ్మకాలు పటాపంచలైపోతాయి.సంపాదకులు యీవిషయం ఆలోచిస్తారని ఆశించుతాము.

సం, కృ.

ప్రతిభ

సంపుటి ౨. సంచిక ౨.

(అక్టోబరు నెల ౧౯౩౮)

సంపాదకుడు తెలికిచర్ల వెంకటరత్నంగారు నవ్యసాహిత్యపరిషత్తు పక్షమున మూడు నెలలకొకసారి ప్రకటింపబడును.

సం|| చందా-రు ౨.

విడిసంచిక- ఆ, ౧.

రెండవసంపుటిలోని రెండవసంచికను కృతజ్ఞతతో నందుకొంటిమి. ఆకారము, అచ్చు అక్షరణీయముగా ఉన్నాయి. చందామాడ సరసముగానే ఉంది. ఆంధ్రలోకానికి చిరపరిచితులైన, సుప్రసిద్ధరచయితుల కథలు, పద్యాలు; గేయములు గలవు.హాస్యరసాస్పదకమైన- దర్భారు అనేకథలో మాసిపోతున్న వెలముల దర్బారు-సీటును మునిమాణిక్యం నరసింహారావుగారు ఆంధ్రలోకానికి జ్ఞప్తికి తీసుకవచ్చారు. నవ ఆంగ్లవిద్యాధికుల జీవితములోని ఒకభాగాన్ని కోతిపెళ్లిలో మొక్కపాటి నరసింహశాస్త్రిగారు విశదీకరించినారు, రామసోమ్రిలు సుబ్రహ్మణ్యంగారు తల్లావఝుల శివశంకరశాస్త్రిగారి "పద్మావతీ చరణ చక్రవర్తి"అను పద్యనాటికను గురించిన విమర్శ అనాటికను చదవటానికి ఉత్సాహం కలిగిస్తుంది, పుచ్చా వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారి భరత సంగ్రహం" చాలాదీర్ఘంగాఉంది. కొడాలి ఆంజనేయులుగారి ఆశాదేవి, శ్రీరంగనారాయణ బాబుగారి "దేశమాత" పురిపండా అప్పలస్వామిగారి దైవమనేగీతాలు దేశంలో వ్యాపిస్తున్న సామ్యవాదతావాలు,కవుల హృదయాలను కదలించుతున్నాయని, దేశం కష్టసుఖాలతో సంబంధంలేకుండా- అమాయకగీతాలలోనో లేకపోతే విరహవీచికలలోనో మునిగివుండేకవుల కాలంపోయి, ప్రజలఆశలను,ఆదర్శాలను అర్థంచేసుకొని వారిని ఉత్తమమార్గాల తీసుకొనిపోగలిగిన కవులు వస్తున్నారని చాటుతున్నాయి.

ప్రతి సంచికలోను వ్యావహారిక భాషలో చక్కటి గ్రంథాలువ్రాసిన ఒకరచయిత జీవితచరిత-వారి గ్రంథవిమర్శనము సుప్రసిద్ధ ఆంధ్రకావ్యకర్తలలోని ఒకరి జీవితము- వారి కావ్యసమీక్ష ఉంటేబాగుంటుందనుకుంటాము. కవితోపాటు ఆన్యవాఙ్మయ చరిత్రలనుకూడా ప్రకటిస్తే యితరదేశాలనున్న కవుల అంగ్లకర్తల పోకడలు ఆంధ్రమేనచ్చినవాటికి తెలుస్తూఉంటాయి.

కలంపోటు

కలంపోటు—మూడు రంగాల చిన్ని నాటిక

గ్రంథకర్త—శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు

దొరుకుచోటు కలాభివర్ధనీ పరిషత్తు

ఇన్నిసుపేట—రాజమండ్రి.

వెల—౦-౨-౦

౧౯౩౭ జనవరిలో ఈనాటిక భారతిలో ప్రచురింపబడింది. శాస్త్రిగారు దాన్ని విపులీకరించి గ్రంథ రూపంలో ప్రకటించారిప్పుడు- కథలు-నాటికలు వ్రాయటంలో శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు సిద్ధహస్తులు-వారికథలు ఏఇంగ్లీషు-ఏ బెంగాలీ-ఏహిందీ కథలకో అనుకరణాలుకాక, నిండు తెనుగుతనంతో ప్రకాశిస్తూ వుంటాయి.

అందుకోసమే వారి భాషలోవున్న జిగి నిండుతనం, యితరుల రచనల్లో కనపడటం బహుఅరుదు.

ఆంధ్రకవులు, పొట్టిదద్దమ్మలుకారనీ, మహామేధావులూ, ప్రతిభాశాలులూ అనీ, నిరూపిస్తుంది ఈనాటిక.

మహామహా సామ్రాజ్యాల్నే తల్లక్రిందులు చేసిన ప్రాచీన తెనుగుకవుల ప్రతిధ్వని-దశదిశలా ప్రసరింపజేస్తూవుంది ఈ నాటిక-

రసబంధురమైన ఈచిన్ని నాటికను- కడు హృద్యంగా అఖిలఆంధ్రావని ప్రౌల నందించిన శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు మిక్కిలి వంద్యులు.

"అపర చార్లెస్ ది సెకండ్"

జర్మని అమెరికాసంబంధములు విషమించునా?

వాషింగ్టన్ జన ౧౫

ఇదివరకు జర్మనియందు అమెరికా ప్రతినిధిగాయుండిన విలియం డాడ్ న్యూయార్కు నగరమునందు ౧౩ వ తేదీన బహిరంగసభయందు జర్మనినియంతయగు హర్ హిట్లర్ గురించియు; నిందించిరి.అప్పుట జర్మనీప్రతినిధి అమెరికా ప్రధానామాత్యులగు కార్డెల్ హల్ గారితో డాడ్ గారి యుపన్యాస మవమానకరముగా గలదని తెలిపిరి. కాని ప్రధానామాత్యులు డాడ్ గారు ప్రతినిధిత్వము మానుకొనినారనియు, పౌరునిగా వారి కుపన్యసించుటకు సంపూర్ణస్వాతంత్రముగలదనియు, ఆటంకపరచ వీలులేదనియును మడివిరి జర్మని ప్రతినిధిగారు తమ ప్రభుత్వముకీవిషయమంతయు వివరముగా తెలియపరచిరి.

డాడ్ గారు హిట్లరు పరిపాలనమువలన దేశమునందు జరిగినమార్పులు వివరించుచు "వీరు పూర్వపు చక్రవర్తులకన్న నిరంకుశులు, క్రూరులు, ౧౭వ శతాబ్దమునందు ఇంగ్లాండునందలి రెండవ చార్లెస్ తన ౨౦ సంవత్సరముల పరిపాలనమునందెందరిని యురితీయించెనో, ఎందరిని హత్యగావించెనో అంతమందిని హిట్లరు తన శత్రువులగా నిర్ణయించి ౫ వంతులలో చంపించి ధన్యుడయ్యెను. దేశమునందు దారిద్రము జరుపుచున్న క్రౌర్యములు, అత్యాచారములు, అక్రమములు వర్ణనాతీతము"లని నుడివిరి.

హరిజన సేవకసంఘము

హైద్రాబాదు (దక్షిణ)

౫ వ వార్షికనివేదిక

(౧ ౧౦-౩౬నుండి ౩౦-౯-౩౭ వరకు)

౩౦ సెప్టంబరు ౧౯౩౭ సంవత్సరం తేదీతో సమాప్తమైన సంఘపు ౫ వ వార్షికనివేదిక సమర్పింపబడుచున్నది

ఈసంవత్సరమునందు ఈ క్రింద వివరింపబడినవారు రాష్ట్రీయ సంఘములో సభ్యులుగా నుండిరి

౧ శ్రీయుత ఆర్ నారాయణరెడ్డిగారు (అధ్యక్షులు)

౨ ,, మాదిరాజు రామకోటేశ్వరరావు బి ఏ యల్. యల్ బి గారు కార్యదర్శి, కోశాధి.

౩ ,, యస్ ప్రతాపరెడ్డిగారు బి ఏ బి యల్.

౪ ,, టి కృష్ణశర్మగారు

౫ ,, ఎస్ కృష్ణమాచారి బి ఏ గారు.

౬ ,, వై సత్యనారాయణ గారు

౭ ,, గోవర్ధనదాసు మురలిగారు

౮ ,, బి ఎస్ వెంకటరావుగారు (హరిజనులు)

౯ ,, అక్కెన్న నారాయణగారు (,,)

౧౦ శ్రీమతి జ్ఞానకుమారి హెడాగారు

౧౯ వ శతాబ్దిలో నిజాం రాష్ట్రములో బయటి బ్యాంకర్ల సంబంధములు

Volo-Pep వోలోపెప్

ఒక అద్భుతమైన ఆంగ్లేయ ప్రకాశకము

మోటారు యజమానులు, బస్సుసర్వీసువారు ప్రపంచమంతటనువోలోపెప్ ను వాడుచున్నారు. ఏలయనగా అది యింజనును కార్బొనైజ్ చేసి అందలిసామానును గ్రాఫైట్‌తో నిశ్చైభ్యములగాచేసి ప్రాతమోటారునుగూడ క్రొత్తదిగా చేయును.

వోలోపెప్ వాడుకవలన పెట్రోలుఖర్చు ప్రతిశతి 25 వంతులుతగ్గును. ప్రపంచమందలి మోటారుయజమానులు ఎసోసియేషన్లు దీనిని సర్టిఫై చేసినవి. ప్రయాణప్రేములు పెద్ద పెట్రోలు దుకాణములలో దొరకును. 12 బిళ్లలుగల ఒకడబ్బి బి జి. -/8/- 65 బిళ్లలడబ్బి బి.జి రు 2/- ఒకగ్యాలన్ పెట్రోలులో 1,2 బిళ్లలు గొప్పమార్పును గలిగించును.

వైలోపెప్ కంపెనీ ఆఫ్ యిండియా

హైద్రాబాదు—దక్కన్.

"ఉదయాడ అశక్తత" వలన

బొంబాయి విద్యార్థులకు ఉత్తరోత్తర అపాయ కరము.

"ఉదయాడ అశక్తత"

హార్లిక్సును సేవింపుడు

గౌరవస్థుల సిగరెట్

సిగరెట్లను తయారుచేయుటలో థామస్‌బేర్ అండుసన్సువారు ప్రఖ్యాతిగడించినారు.

Bear's Specials

THOMAS BEAR & SONS LONDON

టిన్ను వెల హాఫ్ అణాలు

బేర్సు "స్పెషల్సు" సిగరెట్లు గుణమునందు అగ్రగణ్యమైనది.

50 సిగరెట్లుగల టిన్నులలోనాని, 10 గల పెట్టెలలోనాని అందరివద్ద దొరకును.

Saba & Co

1937

సింహావలోకనము

బ్రిటిషు సామ్రాజ్యమునకు నష్టదాయకము కాదు

ఆఫ్రికాఖండములో అబిసీనియా రాజ్యపతనము— ఐరోపాఖండములో స్పెయినుప్రజలలో ఘోరసంగ్రామము, సామంతరాజ్యములపై జర్మనీప్రజల హడావుడి, ఫ్రాంసుదేశములో మొన్న మొన్న తెలిసిన రహస్యకుట్రలు— ఆసియాఖండములో చైనాజపానుయుద్ధము, పాలస్తీను అరబ్బు యూదుల పోరాటము— అమెరికాఖండములో బొలీవియా పరగాయల మధ్యయుద్ధము, మొదలగుఅల్లరులు ఈనాలుగు ఖండములలో చెలరేగి నానాజాతిసమితి ప్రతిష్ఠకు భంగము కలిగించినవి.

ప్రస్తుతము నానాజాతిసమితిలో పూర్వము కన్న సభ్యత్వము తగ్గినది. ప్రపంచములో బలముగల ఏడురాజ్యములలో మూడు అనగా జర్మని, జపాను, ఇటలీ ఒక్కొక్కటే ఒకటివెంట మరొకటి జారుకున్నవి. అమెరికా మొదటినుండియు దూరముగానే యున్నది. ఇక మిగిలిన వారు రష్యా, ఫ్రాంసు, బ్రిటను. ఈపెద్దరాజ్యములలో ఏడును మూడు కూటములుగా విడిబడియున్నవి. ఒకదిక్కు— సామ్యవాదులు (కమ్యూనిస్టు అండ్ సోషలిస్టు) రష్యా, ఫ్రాంసు, మరియొకదిక్కు— విరోధివర్గమువారు (ఫాసిస్టు) జర్మనీ, జపాను, ఇటలీ మూడవ దిక్కువారు తటస్థులు. వీరు సామ్రాజ్యవాదులు (ఇంపీరియలిస్టు) గోడమీదపిల్లులు వీరే అమెరికా బ్రిటనులు.

ఇక పిల్లరాజ్యములవారు ఇటో ఆటో అంటున్నారు. ప్రస్తుతపు వీరిపోకడ ఫాసిజంవైపే కన్పట్టుచున్నది.

సామ్యవాద సిద్ధాంతానుగుణంగా (అనగా రష్యా, ఫ్రాంసు, మంగోలియా, ప్రజాస్వామిక స్పెయిను, చైనా, మెక్సికో,) సమితిలో యుంటే, దీనిని ఎదిరించే ఫాసిస్టుకూటమంతా (అనగా జర్మని, జపాను, ఇటలీ) బయటికొచ్చింది. మంచూరియాకొరకై జర్మని, ఒకటివెంట మరొకటి మెల్లగా సమితికాలితో తన్నివేసినవి. బయటికివచ్చి తమ స్వవిషయాలకొరకే వీరు పాటుపడకుండ ప్రపంచమంతట ఫాసిజ్ఞానమును అనుసరించటానికి మందిని బలవంతపెట్టుతున్నారు మొట్టమొదలు స్పెయినులో అంటించారు. అది యిప్పటికిని మండుతునే యుంది మొన్ననే ఫ్రాంసులో రహస్యంగా బయలుదేరినారు. అయితే వాళ్ళు తెలివితేటలతో కనిపెట్టి అణచివేశారు. ఈవిధంగా దేశదేశాలకు ఈవాద్యమును ప్రాకించుటకు ప్రయత్నము జేయుచున్నారు.

ప్రపంచసంగ్రామము వస్తుందా? అని అలోచించే పెద్దమనుష్యుల్ని బ్రిటనుకో, అమెరికాకో పంపించి తెలుసుకొనిరమ్మనవలె, తాటస్థ్యము వహించుచు సమయముకొరకై వేచియున్న ఈ రెండురాజ్యాలవారు మాటమాటకి అడ్డము రాకపోతే ఎప్పుడో కుండ బ్రద్దలయియుండెడిదే. అయితే వీటి తాటస్థ్యంవల్ల ఎవరికిలాభం ఎవరికినష్టం. అని విచారించితే సామ్యవాదులకు నష్టం. ఫాసిస్టులకు లాభం.

ఇటలీ అబిసీనియాను తన్నుకపోతుంటే, ఫ్రాంసుమద్దతుకై చూచినది బ్రిటను: స్పెయినుకు చెదలుబట్టి రోజురోజుకు నాశనమగుచుంటే తాటస్థ్యమనువంకతో ముందుకువచ్చి సామ్యవాదుల దుమ్ముకొట్టినది బ్రిటను. ఒకవైపున మొదలుపెట్టి జపాను చైనాను కబళించుకపోతుంది. పెద్దమనిషిలాగా చూస్తూవూరకున్నది బ్రిటను. చైనా సమితికిమొఱపెట్టుకుంటే. కాలయాపనజేయించి, పర్యవసానము మాటలతో వెళ్ళబుచ్చి ఆశాభంగము కల్పించినది బ్రిటను

పాపము, సామ్యవాద ప్రభుత్వాలన్నిచూస్తు వూరకుంటున్నవి. ఏమీ చేయగలవు! యుద్ధంలోదిగితే వాటికినష్టమేగాని లాభంలేదు ఎందుకంటే, వాటికేమియు స్వలాభాపేక్షలేదు. ఇతరులకొంపలు దోచాలన్నపదరి వాటికి పనికిరాదు; అందుకనే అది అంతగా నెత్తిన బెట్టుకోటంలేదు. ఇదేసందుగచూచి, జర్మని ఒంటికాలుమీద లేస్తున్నది. ఈవిధముగా ఫాసిస్టుదేశములపైకి లేస్తుంటే సహించి ఊరకొనుటలో బ్రిటను ఉద్దేశ్యమేమి? సామ్యవాదంకన్న, ఫాసిజంయే దగ్గరబంధువని సహించుచున్నారో యనునట్లు కన్పట్టుతుంది.

ఏది. ఏమైనా, తాటస్థ్యంవల్ల బ్రిటిషు సామ్రాజ్యానికి నష్టమేమియు కలుగలేదు. చేయిజారిపోకుండ ఈజిప్టును తృప్తిపరచారు. పాలస్తీనులో అశాంతిని అణచగలిగారు — హిందూస్థానములో వలలు వేసినారు; ఎట్లాగో రాష్ట్రములలో స్వపరిపాలనము ప్రవేశపెట్టగలిగారు; సమాఖ్యప్రభుత్వము అమలులోనికి తెచ్చుటకు విశ్వప్రయత్నములు జేయుచున్నారు— స్వగృహ విషయాలలోగూడ శాంతిని గనపరచారు, కాలంజేయకముందే, జార్జిసార్వభౌమునికి రజతోత్సవము చేసుకొన్నారు. [illegible] ఎడ్వర్డుగారు రాజ్యత్యాగము జేస్తే ఇల్లకల్లోలమేమి గాకుండా, అరవజార్జిగారికి [illegible] గృహకల్లోలాలు తీరినవి. బయటపరిస్థితులు కుదుటబడినవి, ఎట్లాగైనా అదృష్టంగలవారు. ఈఅదృష్టము వీరికేగాదు. వీరి రక్తసంబంధంగలవారికిగూడపట్టినది. అమెరికాలోను శాంతే. ఆస్ట్రేలియాలోను శాంతే. ఉరుమురిమినా పిడుగుబడినా, చలనంలేనిజాతి ఇంగ్లీషు జాతి.

ఇక మన హైదరాబాదుసంగతి. దివ్యంగా అతివైభవంగా జయప్రదంగా మన రాజుగారి రజతోత్సవాన్ని జరిపాము. బీరారు రాజ్యము మనకుగలిగింది [illegible] హైదరాబాదు నిజాము ఆధిపత్యం వహించారు. రాజ్యాంగ సంస్కరణములమీద చర్చజరుగుతున్నది. అఖిల భారతదేశ సమాఖ్యకొరకై సంప్రతింపుజరుగుతున్నవి. మనఅదృష్టమేమో రాష్ట్రములో అంతయు శాంతే.

అన్నీ బాగానేయున్నవిగాని, ఒక్క అగ్రమహాపదలోమాత్రమే [illegible] జరిగింది— ఇంతవరకు దానికిప్రతీకారం సరిగాలేదు.

వల్లూరు బసవరాజు.

గ్రామోద్ధరణానికి కొన్ని సూచనలు

"గ్రామ వాసి"

మనం, మనదేశం బాగుపడాలంటే, మనం ప్రపంచంలో యితరులవలెనే గౌరవం పొందాలంటే, మనం మూగపశువుల్లాగాక నాగరికత కలిగిన మనుష్యుల్లాగా లెక్కింపబడాలంటే, మనకు కడుపునిండా అన్నం, బట్టనిండా గుడ్డ కలుగాలంటే మనమందరం మన కొధారభూతమైన గ్రామాల్ని బాగుచేయాలి. అవి మనకు మూలాధారం. వాని బాగోగుల పైననే మన గౌరవాగౌరవములు, ప్రతిష్ఠాప్రతిష్ఠలు, పశుత్వమానవత్వాలు ఆధారపడి వుంటాయి. అవి బాగుపడనంతవరకు, అక్కడ వుండేవారికి ఆహారములు పుష్కలంగా దొరకనంతవరకు సుతరామూ మనం మనుష్యుల్లాగా పరిగణింపబడం.

* * *

ప్రస్తుతము భారత దేశానికంతటికి గతి కలిగించేందుకు, దేశానికి, దేశీయులికి ప్రపంచంలో తగుస్థానం కలిగించేందుకు, దేశాన్ని అన్నివేపులా ఆవరించిన పారతంత్ర్యాన్ని తలగన్ని సంపూర్ణస్వాతంత్ర్యం ప్రసాదించేందుకు కాంగ్రెసుసంస్థ దీక్షాబద్ధమైంది. కొంతవరకు కృషి ఫలించింది. ప్రపంచంలో, పూర్వం వొకప్పుడు మనదేశం మేటిగా పూజింపబడినా, ఆనాటి నాగరకులకందరికి యిది పుణ్యక్షేత్రమేగాక జ్ఞానాధారమైనను, మధ్యకాలంలో మనం మడికట్టుటచే మూఢాతిమూఢులంగా, మూగలంగా మారిపోయినా, యినాటికిమాత్రం యీ కాంగ్రెసువల్లనే కొంత పలుకుబడి,సానుభూతి, సహకారం సంపాదించగలిగాం.ఇంతటితో మురవాల్సినదిగాదు. ముందువున్నదిముసుర్లపండుగ.

* * *

గ్రామాలు బాగుపడనిది దేశం అభివృద్ధిగాంచుటకు వీల్లేదని గ్రహించారు కాంగ్రెసువారు. ప్రణాళికలేర్పరచి పనిప్రారంభించారు.అన్నాహారాలులేక అల్లాడుచున్న బీద రైతులందరు కాంగ్రెసు తమకు మోక్షదాయకమని నిర్ణయించారు. వారు కాంగ్రెసుతో యేకమవున్నారు. అవసరమొచ్చిన ప్రాణాలు అర్పించివేస్తామని బహిరంగంగా తెలియపరచారు. దాంతో కాంగ్రెసుకృషికి దేశంలో కొత్తనెత్తుర పోసింది. ప్రజల్లో నూతనోత్సాహం పుంజీభవించుటజూచి బ్రిటిషు పరిపాలనా రథానికి సారధిగా మనదేశంవచ్చిన లిన్లిత్గోదొరగారు సత్వరంగా చక్కాలుతిప్పాలని నిశ్చయించారు.గ్రామోద్ధరణం ముఖ్యంగా యిప్పుడు కావాల్సిందని మాటల్లోనేగాక చక్కని ఆంబోతుల దానంతో యీ ద్యమానికి అక్షతలుపట్టారు. అదిచూచి సంస్థానాధీశులు సహితం అడుగులో అడుగువేయటం ఆరంభించారు దాన్తో పునరోద్ధరణకేంద్రాలు పుట్టలు పుట్టలుగా పెరిగాయి, కాని కావలసినంతపని జరుగుతున్నదా అనునది తేలవిషయం.

* * *

డబ్బు విద్య విరాసంలేక ఖర్చు అవుతున్నది. పని మహాబాగా నెరవేరుతున్నదని కేంద్రాధికారులు చాటించుకొంటువున్నారు. అన్నందుకు వీరు వంగతోటలు, మిరపతోటలు, కోళ్ళపెంపుళ్ళు, పైరుపాలాలు తమకు కొంపొందులలో పెట్టారు. మాచేతగారికి యిలా చేయాలని సలహాలిచ్చుచున్నటుల చేస్తువున్నారు. కాని నిజంగా వీరు గ్రామాలు మరమ్మతు చేస్తున్నారా లేదాఅనేది గ్రామాలలో వుండేవారిస్థితినిబట్టి మనం సులభంగా గ్రహించవొచ్చు.

* * *

గ్రామాల్ని వీరు బాగుచేయాలంటే ప్రజల స్థితిగతుల్ని వారి అభివృద్ధికి తీసుకరావాలంటే,కేంద్రాల్లోవుండే అధికారులందరు తమకు ప్రభుత్వంవల్ల యివ్వబడ్డ అధికారాన్ని అలామూలకపెట్టి, ప్రజల్లోయేకమై, వారిలో లీనమై, తమజ్ఞానతేజము నుపయోగించి, వారికి చక్కని మార్గాలు, సులభోపాయాలు, అభివృద్ధి లక్షణాలు పిల్లలకువలె బోధించాలి. ఆచరింపజేయాలి. ప్రభుత్వంగూడా వీరిని అందుకేవుంచిందని వీరు గ్రహించాలి. అమాత్రంవారు చేయలేకపోతే మందలించాలి. చివరకు చెవిపిండి చేతిలోపెట్టాలి.

* * *

చేయాల్సినపని గ్రామాల్లో యెంతోవుంది. ఇంగ్లాండులో విపరీతంగా యీ విషయమై చేస్తూన్నారంటే అశ్చర్యమేమొకుని వారుచేయలేకపోతే చేయుపట్టి అలా చేయించితీరతారు ప్రజలు. వారికుంది ధైర్యం. జ్ఞానం.

* * *

మన గ్రామాల్లో వ్యవసాయమునకేగాకు చిన్న చిన్న పరిశ్రమలగురించి చేయాల్సినపని లోలెడంతవుంది. ప్రజలు అలా చేయజాలరని పూరికే వారిని నిందించటంయెందుకు! అవసరం కలిగినేనే గాని వారెంత కష్టమైనపడి అపని చేసితీరుతారు. మనప్రజలకి యెంతపనికీ అన్నం బట్ట, అప్పు, మొక్కుబడులు, తాగటం. పోట్లాటలేగా వున్నాయి సాధ్యమైనంత త్వరలోవీనిని రూపుమాపాలి. ఇవి వుండునంతవరకు ప్రజలు బాగుపడేందుకు ప్రయత్నిస్తారనటం వట్టికల్లయింటిని అభివృద్ధిపరచడం, జీవిత మార్గాల్లో మార్పుకలిగించి హెచ్చింపటంతో అవసరాలు హెచ్చుతాయి. దాన్తో ప్రయత్నం సాగుతూది. అలా జరగటానికి యీ గ్రామోద్ధరణం ముఖ్యం.

* * *

గ్రామాధికారులైన జమీందారులు, వతన్దారులు, పట్వారిపంతుళ్లు రైతులను అదర్శప్రాయంగా వుండటంకంటే అన్నమో రామచంద్రాఅని జపించేవారికి క్రొత్తక్రొత్త అలవాట్లు, పద్ధతులు ప్రవేశపెట్టుటం వాస్తవ్యస్పదం అధికంగా ప్రజలు యిలా అభివృద్ధికావాలని చూపించటానికి బదులు — కిళ్ళీ "చా" "కాఫీ" ల పానము. గ్రామఫోను పాటల వ్యామోహము, సబ్బు దుర్వ్యసనల పిచ్చి,సెంటు నూనెలపోకళ్లు ప్రారంభింపజేస్తారు. దీన్తో వారదివరకేయున్నగ్రామసీమలు వీరిప్రోత్సాహమువల్ల యీ దురలవాట్లకులోనై, తండ్రితాతల నాటినుండి గ్రామపరిశ్రమల పోషించటానికి ఖద్దరు ధరించుచున్నను క్రమేణగుడ్డ లుపయోగించుచుండినను వారిని హేళనవారిగా, అనాగరికులిగా నిర్ణయించి మళ్ళు మహాదేవుని పూజించచ: మొదలెడ్తారు. దీన్తో వారి అస్తికి చలనం కలుగుతుంది.

* * *

కాంటి యీఘోరమంతా వారిని పాడుచేయుటకంటె తమతమ గ్రామాల్లో, తమకు పలుకుబడిగల వూళ్ళలో వీలైనంతమట్టుకు ప్రజలకు ఐశ్వర్యము తెచ్చేమార్గాలు, ఋణవిముక్తులయ్యేపద్ధతులు, పరస్పరంగా చీటికిమాటికి పోట్లాడి కచేరీలెక్కుపోకళ్లు.పండినపంట, చేసినకూలినాలి అనవసరంగా వ్యయపరచకుండా, సమయాన్నంతా యేదో అవసర విలాసకృత్యములందు వ్యయపరచక దా వుండటానికి బోధించాలి. యింటిపరిశ్రమల్ని వీలైనంతమట్టుకు వృద్ధిచేయించాలి.

* * *

ముందు పత్రికలో యీవిషయాల్ని వివరంగా యెలాచేస్తే బాగుంటుందో చర్చించుదాం.

ప్రాచీన హిందూ దేశమునందు ప్రత్యక్ష ప్రమాణాధార శాస్త్ర వైభవము

"గణితశాస్త్రము, బీజ గణితశాస్త్రము అంతయు ఇపుడు అమెరికాయందును, యూరోపాలోను, బాలబాలికలు నేర్చుకొనవలసిన స్వరూపములో, (అంకెలపేరు ధరించియున్నను) హిందువులయందు పుట్టినట్లు చెప్పవచ్చును దశాంశభాగహార పద్ధతిని హిందువులు కనిపెట్టినను పంకతి పాశ్చాత్య పండితులకుకూడ తెలిసియేయున్నది. కాని పైథాగొరస్ చేసిన సూత్రమును హిందు క్షేత్రగణిత పండితులు గ్రీసువారితో ప్రాపుతలేకయే కనుగొనియుండిరనియు, తె వనడి గ్రీకుచెందిన అనిశ్చయ సమస్య అను యూనరు పరిష్కరించినట్టి విధమును హిందువులు, యూరోపులో ప్రయత్నించుటకు వేయిఏండ్లకు పూర్వమే, కనుగొనియుండిరనియు, కోలుజిటేట్ బ్యానెర్జీ అనదు త్రైగణితశాస్త్రాఖ్యయొక్క మూలసిద్ధాంతములు భారతదేశము.. సుమారు డేకార్టీను అను వానికి ఆ శతాబ్దములపూర్వమే స్వరూపము బాల్యావస్థను న్యూటన్ సిద్ధించిన శూన్యలబ్ది (Diffrential Calculus)సిద్ధాంతములు భారతదేశమందు అంతవివరముగా గాక సామాన్యముగా ౫౦౦ ఏండ్లకు పూర్వము కనుగొనబడెననియు చాలమంది అంగీకరించుటలేదు జ్యోతిశ్శాస్త్రమందు హిందువులు కనుగొనిన విషయములవలన (గ్రహచలనములు, గ్రహణములు, ప్రాక్చక్రములు (Epicycles). విషువత్తులు మున్నగువవి విశదము చేయబడెను. మొత్తముమీద అప్పటివారు సాధించినది ౧౬వ శతాబ్దిలో కైక్రోబ్రోహో సాధించినదానికంటె ఏమియు తక్కువ గాలేదు.''అని డాక్టరు వినయకుమార్ సర్కార్, యం. ఎ., విద్యావైభవగారు"ఓరియంటు"అను పత్రికలో వ్రాయుచున్నారు. వారింకను ఇట్లువ్రాసినారు.

"భౌతిక శాస్త్రమువందు హిందువులు పదార్థాణు సిద్ధాంతమును (Atomic theory of matter) కనుగొనుటయే గాక శక్తినిత్యత్వము నెరిగియుండిరి. మరియువారు అనేక వెలుగురు కిరణముల వక్రీకరణను. ఆయస్కాంతాకర్షణశక్తి—వీటి రహస్యములను విశదముగా తెలుపగలిగియుండిరి, వారలు సముద్రప్రయాణములలో దిక్కుచూపగల యంత్రమును (మారినర్సు కాంపస్ అని ఇప్పుడనబడునట్టిదానివంటి దానిని) కనుగొనియుండిరి. రాగస్వరప్రమాణములను స్వరధ్వనులను లెక్కించగల్గుటకై శబ్దమును లెక్కప్రకారము కొలతలుకూడ జేసిరి. ప్రసక్తివశమున నిచట హిందువుల సంగీతమునకు పాశ్చాత్యుల కుండునట్టి అష్టమస్వరమే యుండెనని గుర్తించుట ఉపయోగకరము.

"హిందువుల రసాయనశాస్త్రము గ్రీకుల శాస్త్రముకంటె ఎక్కువ వృద్ధిజెందియుండెను. రోజర్ బేకన్ యొక్క శాస్త్రములోకంటె ఎక్కువ మూఢవిశ్వాసములు అందులో లేకుండెను. దానిని ౧౬వ శతాబ్దిలో పారసెల్సస్ యొక్క పరిశోధనలతో పోల్చవచ్చును. రసాయన శాస్త్రవిషయమునకు పరిశ్రమలకు ఐక్యమునకును అన్వయించు పనికూడ నాటఅభివృద్ధిజెందెను. హిందువులలో కమ్మరివాండ్రు ఇటీవలివరకు కూడ పాశ్చాత్యదేశములలో పోకపోయపడినంత ఇనుపకమ్ములకంటె పెద్దవాటిని పోతపోయగలిగియుండిరి. వారలు ఉక్కునుకూడ తయారుచేసిరి. వెనీసులు ఆదిచేయుట బహుశా హిందువులనుండియే నేర్చుకొనియుండవచ్చును "డమాస్కస్ బ్లేడు"లు అనబడుచున్నట్టివి హిందువులు కనిపెట్టినవే. అట్లే హిందూరసాయన శాస్త్రవేత్తలు స్థిరముగా నిలచియుండురంగులను తయారుచేయుటలోను,నీలి ఆకునుండి నీలిమందు తయారుచేయుటలోను, ఉక్కును ఇతరలోహములతో కలుపుటలోను సమర్థులగనుండిరి

"హిందువుల ఔషధయోగశాస్త్రము గ్రీకులయొక్కయు రోమనుల యొక్కయు, అరబ్బులయొక్కయు పరిశోధనలకంటె ఎక్కువ సాహసమైనదిగ నుండెను. పాదరసము, ఇనుము, తెల్లపాషాణమున్నగు మున్నగువవి భారతదేశమందు వైద్యులచే లోపలికిచ్చుట కుపయోగింపబడుచుండెను. ఇది ౧౬వ శతాబ్దినాటి యూరపీయ వైద్యులు ప్రమాదకరమని భావించుచుండిరి. హిందూ శస్త్రచికిత్సకులు, ఆధునిక ప్రమాణప్రకారము ఎంత మొరటువైనను, తమ ౧౨౭ శస్త్రములతో ౧౭వ, ౧౮వ శతాబ్దులనాటి యూరోపువైద్యుల మొరటు శస్త్రచికిత్సకులను ఓడించగలిగియుండిరి. మానవాస్థిశాస్త్రము ౧౫౪౩ లో వెసాలియస్ కాలమునాటివరకు యూరపీయులకు తెలిసినదానికంటె ఎక్కువ వివరముగా హిందూఅస్థిశాస్త్రవేత్తలకు తెలిసియుండెను. హిందువులు శరీరములో జీర్ణక్రియ ఎట్లుజరుగునో తృప్తికరముగ చెప్పగలిగిరి. యూరపుఖండములో ౧౬౨౮లో హార్వే పరిశోధనకు పూర్వము, నెత్తురుసంచారము ధమనులలో మాత్రమే పైకి క్రిందికి యుండునట్టిదని తలచబడుచుండిన కాలములో, హిందువులు కొంతవరకు రక్తసంచారస్థితిని ఊహించగలిగిరి. నాడీనిర్మాణము, నాడీముడులు వెన్నుపూసలోనుండి నాడీవ్యవస్థ జాగ్రత్తగా పరిశోధించి కనుగొనబడెను. విశేష పరిజ్ఞానము గలవారలు శస్త్రములతో శిశువుల గర్భకోశములనుండి బయటికి దీయుచుండిరి. జీవశాస్త్రవేత్తలు సహజగుణములు ఒకరి నుండి ఒకరికి సంక్రమించుట, లింగభేద నిర్ణయములు, ఇతర పిండసంబంధమైన విషయములు—వీటినిగూర్చి చర్చించియుండిరి.''

జ్వరము

జ్వరమువలన ముఖ్యాపాయ మేమనగా విషపదార్థములవలన నరములు, కండరములు నాశమునొందును. అందువలననే మీరు శక్తిహీనముగాను, అలసిపోయినట్లుగాను ఉందురు.

నరములను, కండరములను పునరుద్ధరించి బలమును కూడపెట్టుటకు బలమైన మామూలు ఆహారములను జీర్ణము చేసుకొనుశక్తి మీజీర్ణకోశమునకు లేదు.

హిందూదేశమునందటను వైద్యులు జ్వరపడినవారికందరికి యీతగ ఆహారములు అజీర్ణకారులైనప్పుడు హార్లిక్సు సులభముగా జీర్ణమగునని నిర్ణయించినారు. యింకా ఏమికావాలె! వెంటనే హార్లిక్సు మీ చెడిపోవుచున్న కండరములను బాగుపరచి బలము కలుగజేయును. జ్వరముతరువాత త్వరలో బలము చేకూరును.

బహు కొలదికాలములోనే చాల శక్తివంతులును ఉత్సాహవంతులు నగుదురు.

అన్నిచోట్ల దొరుకుతుంది.

మాలవ్యా పండితుని ౪౫ రోజుల దీక్ష

పాలు, తేనెమాత్రమే ఆహారము

అలహాబాద జన ౧౭,

మదనమోహన మాలవ్యాపండితుడు పాలు, తేనెమాత్రమే ఆహారముగా నుంచుకొని ఒక పటిలో ౪౫రోజుల కాలము "కాయ కల్ప" దీక్ష గడపుటకై ౧౬ జనవరినాటి ఉదయము కాశినుండి అలహాబాదుకు చేరె. గంగాతీర మున శివకోటివద్ద ఈదీక్ష ప్రారంభించబడినది. ఈదీక్ష కాలములో బయటివారెవరును వారితో మాట్లాడుటకు వీలులేదు. దీక్షాకాలములో వారి శరీరస్థితిని గమనించుచు కాపాడుచుండుటకు ఉపవాస సంబంధములగు విషయములు నెరిగిన నిపుణులు సమీపమం దుండగలరు.

కాంగ్రెసు అధ్యక్షుడు

సుభాషుచంద్రబోసు వివిధ రాష్ట్రముల ప్రతినిధులచే ఏకగ్రీవముగ ఎన్నుకొనబడుట

బీహారు, బెంగాలు, బొంబాయి, మహారాష్ట్రము, తమిళనాడు, కేరళము, ఆంధ్ర, ప్రయాగ (యు.పి.)— ఈ రాష్ట్రములనుండి హరిపుర కాంగ్రెసుకు ప్రతినిధులుగ ఎన్నుకొనబడినవారలు ౧౬ జనవరినాడు సమావేశమై హరిపుర కాంగ్రెసు మహాసభకు సుభాష్ చంద్రబోసుగారిని అధ్యక్షులుగ ఎట్టిభేదాభిప్రాయములేకుండ ఎన్నుకొనిరి.

౫౧ ఎండ్లనాటిరథములో ఊరేగింపు

హరిపుర కాంగ్రెసు కళాభిజ్ఞుడొకరు దీర్ఘకాలము వెదకివెదకి తుదకు కాంగ్రెసు అధ్యక్షుని ఊరేగింపునకు ఒకప్రాత ౫౧ఏండ్లనాటి రథమును నిర్ణయించినాడు. అది వందా సంస్థాన ప్రభువుది ఆప్రభువు దానిని ఊరేగింపుకై వాడుకొనుటకిచ్చుటకై సమ్మతించినాడు.

రోగచికిత్సకు యక్సరే స్నానము

ఇంతవరకు కొన్ని చర్మవ్యాధులు,అమరువాతము మున్నగువాటి చికిత్సకై "డీప్ యక్సరే" చికిత్స వాడుకలోనున్నది. ఈపద్ధతిచే బాధగలచోటమాత్రము యక్సరే పట్టించబడును. కాని ఇపుడు క్రొత్తపద్ధతి అందనులో వచ్చినది. అది శరీరమంతటికి యక్సరే వెలుగునలో స్నానము, ఇది ప్రమాదకరముగాదు. దీనికి వస్త్రాచ్ఛాదన ఉండవచ్చును. గుడ్లలోగుంటా వెలుతురు పోవును. దీనితో నెత్తురుసంబంధమైన, గ్రంధుల సంబంధమైన రోగములు మానను.

The only Leading National Bi-weekly of the Andhra Provinces

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

GOLKONDA — The only out-standing effective medium for the ventilation of views and grievances of 70,00,000 Andhras of the Premier State

Volume 12 | HYDERABAD -DECCAN | Number 72

Thursday 20 th January 1938

పటియాలలో సంపూర్ణ మద్యపాన నిషేధము

మత్తు పదార్థములు విక్రయించువారు, ఉపయోగించువారు కఠిన శిక్షార్హులు

మత్తు పదార్థములకు ప్రత్యామ్నాయమగు కాఫీ హొటళ్లు సిద్ధములు

పాటియాల జన ౧౩

బ్రిటిషు ప్రాంతములందు కాంగ్రెసువారు పదవీస్వీకరణ మామోదించి ... 2 రాష్ట్రములలో ... [illegible]

ఫ్రాన్సుమంత్రివర్గము రాజీనామా నొసగుట

నూతన మంత్రివర్గ నిర్మాణమునందు యేర్పడుచున్న కష్టములు

[illegible]

అ. భా. ముస్లింలీగు

[illegible]

నిజాం ప్రభువుగారి ఉపన్యాసము

(౧ పేజీ ౬ కాలం తరువాయి)

[illegible]

రాజప్రతినిధి ప్రత్యుత్తరము

[illegible]

[illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad, Editor K Balakrishna Reddy